ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/



www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 22 అక్టోబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 208 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## సెటైర్లు బంద్ చెయ్..

కేటీఆర్‌పై పొంగులేటి ఘాటు వ్యాఖ్యలు..



## దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర

# ఎనలేనిది

- ప్రజలు ప్రశాంతంగా ఉంటున్నారంటే పోలీసులే కారణం
- రాష్ట్ర అభివృద్ధిలోనూ పోలీసులదే కీలక బాధ్యత
- శాంతిభద్రతలతోనే రాష్ట్రానికి పెట్టుబడి అవకాశాలు
- అమరులైన పోలీస్ కుటుంబాలను ఆదుకుంటాం
- మరణించిన పోలీస్ కుటుంబాలకు 2కోట్ల వరకు సాయం
- అమరపోలీసులకు నివాళి అర్పించిన సిఎం రేవంత్ రెడ్డి





**హైదరాబాద్,అక్టోబర్21(అక్షరం న్యూస్):** శాంతి భద్రతలు, నిఘా విషయంలో తెలంగాణ పోలీసుల పాత్ర కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిదన్నారు. అమరులైన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుం టుందని చెప్పారు. విధి నిర్వహణలో మరణించిన అధికారులను గుర్తు చేసుకోవడం అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. విధి నిర్వహణలో అసువులుబాసి అమరులైన పోలీసులకు సీఎం నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ ప్రసంగిస్తూ.. అమరులైన పోలీస్ అధికారులందరికీ ప్రభుత్వం తరపున ఘన నివాళులర్పించారు. 140 కోట్ల దేశ జనాభా ప్రశాంతంగా ఉంటున్నారంటే అందుకు పోలీసులే కారణమన్నారు. రాష్ట్రం అభివృద్ధి పదంవైపు నడవాలంటే పోలీసులు కీలకమన్నారు. నిరుద్యోగుల సమస్య, శాంతి భద్రత లేని రాష్ట్రం ఉంటే పెట్టుబడులు రావని.. రాష్ట్రం అభివృద్ధికి పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. అమరులైన పోలీస్ అధికారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు.



## గ్రూప్-1 పరీక్షల్లో జోక్యం చేసుకోలేం

### మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ
### యధాతథంగా గ్రూప్ పరీక్షల నిర్వహణ

న్యూఢిల్లీ,అక్టోబర్21: తెలంగాణ గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకునేందుకు, మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టు తన మధ్యంతర ఉత్తర్వుల్లో అన్ని అంశాలూ స్పష్టంగా చెప్పిందని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లో ఉన్నప్పుడు జోక్యం చేసుకోవడం సరికాదని పేర్కొంది. ఫలితాల విడుదలకు ముందే తుది విచారణ ముగించాలని హైకోర్టుకు సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తీర్పు వచ్చే



## సియోల్‌లో మంత్రుల బృందం పర్యటన

### చెత్త తరలింపు..విద్యుత్ ఉత్పత్తిపై పరిశీలన
### అతిపెద్ద మాసో ప్లాంట్ పనీతిరుపై అధ్యయనం

**హైదరాబాద్,అక్టోబర్21 (అక్షరం న్యూస్):** దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేసే మాపో రిసోర్స్ రికవరీ ప్లాంట్‌ను మంత్రుల బృందం సందర్శించింది. అలాగే అక్కడ చెత్త సేకరణ, మురికి నీటి నిర్వహణ తదితర పద్ధతులను కూడా పరిశీలించింది. సియోల్‌లో తెలంగాణ మంత్రులు, అధికారుల బృందం పర్యటిస్తోంది. మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి,




## కెసిఆర్ అప్పులకు నెలకు

# 6వేల కోట్ల వడ్డీ

### నిజామాబాద్ పర్యటనలో మంత్రి జూపల్లి వ్యాఖ్య



## మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్

### శంకుస్థాపన చేసిన సిఎం రేవంత్ రెడ్డి

రంగారెడ్డి,అక్టోబర్2: రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ భవనానికి సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పోలీసుల పిల్లలకు ఇక్కడ విద్య అందించనున్నారు. పోలీసులు, ఎక్సైజ్, ÷ర్, ఎస్‌పీఎఫ్ ఉద్యోగుల పిల్లలు ఇక్కడ విద్యనభ్యసించనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్ తదితరులు పాల్గొన్నారు. పోలీసుల సంక్షేమం కోసం ఆలోచించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ నేపథ్యంలోనే యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు శంకుస్థాపన చేశామన్నారు. 2014లో రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటూ గత ప్రభుత్వం పార్టీ కోసం పోలీసులను ఉపయోగించుకుంది తప్ప.. ప్రజా సంక్షేమం కోసం కాదని విమర్శించారు. ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పని చేస్తున్న పోలీసులకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో యువత శ్రేయస్సు కోసం మొదటిగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకున్నామన్నారు. విద్యార్థుల్లో కులమతాల భేదం ఉండకూడదని అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు దిశగా ముందుకెళ్తున్నాం. పోలీసుల పిల్లలు అంతర్జాతీయ స్థాయిలో ఎదిగేలా నాణ్యమైన విద్యను అందించేందుకు యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నాం. గత ప్రభుత్వం 10 ఏళ్లలో చేసిందేమీ లేదు. తెలంగాణ వచ్చాక గ్రూప్-1 మెయిన్స్ నిర్వహిస్తున్నాం. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు 10 నెలలుగా ఓ విజన్‌తో ముందుకెళ్తున్నాం' అని శ్రీధర్‌బాబు తెలిపారు.



# గ్రూప్-1 పరీక్షల్లో జోక్యం చేసుకోలేం

వరకు పరీక్షలు వాయిదా వేయాలని కోరారు. జీవో 55నే అమలు చేయాలని కోరినా సీఎం పట్టించుకోవడం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 8న జారీ చేసిన జీవో 29ని రద్దు చేయాలని గ్రూప్-1 అభ్యర్థులు కోరుతున్నారు. జనరల్ కేటగిరీలోని అభ్యర్థుల కంటే ఎక్కువ మార్కులు సాధించిన వారిని అన్‌రిజర్వుడుగానే పరిగణిస్తుండటం వల్ల దివ్యాంగ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందన్నారు. వారికంటే ఎక్కువ మార్కులు వచ్చినా.. రిజర్వేషన్ కేటగిరీగానే పరిగణించి 1:50 కింద అభ్యర్థులను మెయిన్స్‌కు పిలవాలని కోరుతున్నారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించిన వివాదం నేపథ్యంలో గ్రూప్-1 పరీక్షలు నిలిపివేయాలని కొందరు అభ్యర్థులు కోరగా.. హైకోర్టు నిరాకరించింది. నోటిఫికేషన్ రద్దు చేయాలన్న అభ్యర్థనను తిరస్కరించిన ఉన్నత న్యాయస్థానం.. నియామకాలు తుది తీర్పునకు లోబడి ఉంటాయని విచారణ వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో సోమవారం నుంచి జరగాల్సిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు లైన్ క్లియర్ అయింది. మరికొద్ది గంటల్లో పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రస్తుత దశలో పరీక్షల నిర్వహణలో తాము జోక్యం చేసుకోలేమని తెలిపింది. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. ఈనెల 27వ తేదీ వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని టీజీపీఎస్సీ షెడ్యూల్ విడుదల చేసింది. పరీక్షల వాయిదాకు నిరాకరిస్తూ పిటిషన్‌ను తిరస్కరించడంతో దీంతో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. తెలంగాణలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల కోసం టీజీపీఎస్సీ పూర్తి ఏర్పాట్లు చేసింది. అక్టోబర్ 21 నుంచి 27వ తేదీ వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 31,383 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో 46 పరీక్షా కేంద్రాల ఏర్పాటు చేశారు. హైదరాబాద్ జిల్లాలో 8, రంగారెడ్డి జిల్లాలో 11, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 27 పరీక్ష కేంద్రాలను టీజీపీఎస్సీ ఏర్పాటుచేసింది. అన్ని కేంద్రాల వద్ద ఏవిధమైన అవకతవకలు, అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసు శాఖ తెలిపింది. పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారు. 2011 తర్వాత గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి ఈ పరీక్షలను నిర్వహిస్తున్నారు. గతంలో నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ అనివార్య కారణాలతో వాయిదాపడుతూ వచ్చింది. దీంతో ఎలాంటి లోపాలు లేకుండా పరీక్షల నిర్వహణకు టీజీపీఎస్సీ ఏర్పాట్లు చేసింది. ప్రతి పరీక్ష హాల్, చీఫ్ సూపరింటెండెంట్ రూమ్, పరిసర ప్రాంతాలన్నింటిలోనూ సీసీ టీవీలను ఏర్పాటు చేసింది. టీజీపీఎస్సీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా సీసీ టీవీలను పర్యవేక్షించనుంది. పరీక్షల నిర్వహణలో ప్రతి షిఫ్ట్‌లో కచ్చితమైన నియమ నిబంధనలు పాటించేలా స్పష్టమైన మార్గదర్శకాలను అధికారులు జారీచేశారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు తీసుకునేందుకై ప్రత్యేక సిబ్బందిని నియమించారు.

# దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిది

అమరులైన ఎస్సై, సీఐ కుటుంబాలకు రూ.కోటి 25 లక్షలు.. డీఎస్పీ, ఏఎస్పీ కుటుంబాలకు రూ.కోటి 50 లక్షలు.. ఎస్పీ, ఐపీఎస్ కుటుంబాలకు రూ.2 కోట్ల పరిహారం ఇస్తామన్నారు. శాశ్వత అంగవైకల్యం పొందిన పోలీసులకు పరిహారం ఇస్తామని ప్రకటించారు.'పోలీసు సిబ్బంది పట్ల నాకు ప్రత్యేక అభిమానం ఉంది. పోలీసులు, వారి కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించాలి. ఎవరి ముందో చేయి చాచే పరిస్థితి తెచ్చుకోవ ద్దని కోరుతున్నానని అన్నారు. విమర్శలకు అవకాశం ఇవ్వొద్దని కోరుతున్నా. విధి నిర్వహణలో పోలీసులకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటాం. వారి ఖర్చులు, ఇతర ఏర్పాట్లకు నిధులు కేటాయిస్తాం. నేరగాళ్లు సరికొత్త విధానాలతో ముందుకొస్తున్నారు. పెరుగుతున్న ఆధునిక సాంకేతికత ద్వారా నేరాలు చేస్తున్నారని హెచ్చరించారు. తెలంగాణ పోలీసుల విధానాలను ఇతర రాష్ట్రాలు పాటిస్తున్నాయి. మన ఫోరెన్సిక్ ల్యాబ్ అనేక రాష్ట్రలకు ఆదర్శంగా నిలుస్తోంది. మన సైబర్ క్రైమ్ విభాగం దేశంలోనే గొప్పదని కేంద్ర హోంశాఖ అభినందించింది. ఇవాళ డ్రగ్స్ మహమ్మారి యువతను పట్టిపీడిస్తోంది. డ్రగ్స్ వల్ల పంజాబ్ అనేక కష్టాలు ఎదుర్కొంటోంది. మాదకద్రవ్యాల వినియోగం రాష్ట్రంలో క్రమంగా పెరుగుతోంది. వీటి నివారణకు రాష్ట్రంలో టీజీన్యాబ్‌ను ఏర్పాటు చేశాం. ఏఐ పరిజ్ఞానంతో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించేవారిని గుర్తిస్తున్నాం. నేరస్థులను కఠినంగా శిక్షించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. శాంతిభద్రతలను చేతుల్లోకి తీసుకోవద్దని ప్రజలను కోరుతున్నాం. వివిధ పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడంలో పోలీసుల సేవలు మరచిపోలేము. జీతం కోసం వారు పనిచేయడం లేదని అన్నారు. బాధ్యతాయుతంగా భావించి సేవలు అందిస్తున్నారు' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. తీవ్రవాదులు, మావోయిస్టు చేతుల్లో మరణించిన అధికారులను స్మరించుకోవడం అందరికి స్ఫూర్తిదాయకమన్నారు. సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని.. డ్రగ్స్ మహమ్మారి యువతపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు.దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. మందిరాల మీద, మజీద్‌ల మీద దాడులు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఇటీవల ముత్యాలమ్మ గుడిపై దాడి చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. శాంతి భద్రతలు తమ చేతిల్లోకి తీసుకునే వారి పట్ల కఠినంగా ఉండాలని తెలిపారు. వివిధ పండుగలు ప్రశాంతంగా జరుకోవడంలో పోలీస్ సేవలు మరచిపోలేమని కొనియాడారు. జీతం కోసం పోలీస్ సిబ్బంది పనిచేయడం లేదని.. బాధ్యతాయుతంగా భావించి పోలీసులు సేవలు అందిస్తున్నారన్నారు.

క్రిమినల్స్‌తో పోలీసులు ఫ్రెండ్లీగా ఉండడం కాదని.. బాధితులతో ఫ్రెండ్లీగా ఉండాలని సూచించారు. క్రిమినల్స్ విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పోలీస్ కుటుంబాల కోసం యంగ్ ఇండియా స్కూల్‌ను ఈరోజు ప్రారంభిస్తున్నామన్నారు. 50 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని.. ఈరోజు పునాది వేస్తున్నామన్నారు. వచ్చే అకాడమీ నుంచి విద్యా సంస్థ ప్రారంభిస్తామని చెప్పారు. నేరగాళ్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. 'పోలీస్ సమస్యలు ఏమున్నా నా దగ్గరికి తీసుకువస్తే నేను పరిష్కరిస్తాను' అని తెలిపారు. వీర మరణం పొందిన పోలీస్ కుటుంబాలకు ఇక నుంచి కోటి రూపాయలు నష్ట పరిహారం అందజేయనున్నట్లు ప్రకటించారు. కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్‌కు కోటి రూపాయలు, సబ్ ఇన్‌స్పెక్టర్, ఇన్‌స్పెక్టర్‌లకు కోటి 25 లక్షలు, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ, ఎస్పీలకు కోటి 50 లక్షలు, ఐపీఎస్ కుటుంబాలకు 2 కోట్లు ఇస్తామని.. అలాగే శాశ్వతంగా అంగవైకల్యం పొందిన కుటుంబాలకు కూడా నష్ట పరిహారం చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఇంతే కాకుండా చనిపోయిన కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత అని డీజీపీ జితేందర్ అన్నారు. దేశ వ్యాప్తంగా ఈ ఏడాది మొత్తం 214 మంది పోలీసులు అమరులు అయ్యారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక పోలీస్ అధికారి ప్రాణాలు కోల్పోయారన్నారు. ప్రవీణ్ అనే కానిస్టేబుల్ అమరుడు అయ్యారని.. వారి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిందని చెప్పారు. తెలంగాణ పోలీస్ శాఖ శాంతి భద్రతల విషయంలో ఎక్కడ రాజీపడడం లేదని స్పష్టం చేశారు. సైబర్ సెక్యూరిటీ వింగ్ ఏర్పాటు.. వాటికి కావాల్సిన సౌకర్యాలు అన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. సైబర్ నేరాలను అరికట్టడంలో తెలంగాణ పోలీస్ శాఖ ముందు వరుసలో ఉందని డీజీపీ జితేందర్ పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత అని డీజీపీ జితేందర్ అన్నారు. దేశ వ్యాప్తంగా ఈ ఏడాది 214 మంది పోలీసులు అమరులయ్యారని చెప్పారు. తెలంగాణ రాష్టం నుంచి ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. సైబర్ నేరాలను అరికట్టడంలో తెలంగాణ పోలీసు శాఖ ముందు వరుసలో ఉందని వివరించారు.

# సియోల్‌లో మంత్రుల బృందం పర్యటన

ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, పలువురు ఎమ్మెల్యేలు, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్, జీహెచ్‌ఎంసీ, మూసీ రివర్‌ఫ్రంట్ అధికారులు ఈ బృందంలో ఉన్నారు. మాపో ప్లాంట్‌లో రోజుకు వెయ్యి టన్నుల వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి విద్యుదుత్పత్తి చేస్తున్నారు. వ్యర్థాల రీసైక్లింగ్‌కు వేస్ట్ టు ఎనర్జీ టెక్నాలజీని సియోల్ నగరపాలక సంస్థ వాడుతోంది. పర్యావరణంపై దుష్ప్రభావం పడకుండా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోంది. మరో 10 ఏళ్లలో పూర్తిగా భూ ఉపరితలం నుంచి తొలగించి భూగర్భంలో అతిపెద్ద ప్లాంట్‌ను నిర్మించేందుకు సియోల్ నగర పాలక సంస్థ ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో మాపో ప్లాంట్ పనితీరును అధ్యయనం చేసేందుకు తెలంగాణ మంత్రుల బృందం వెళ్లింది. ఈ సందర్భంగా దానకిషోర్ మాట్లాడుతూ సియోల్, హైదరాబాద్ నగర నమూనాలు ఒకేలా ఉంటాయని తెలిపారు. సియోల్‌లో సుమారు 10వేల మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించి నగరంలోని నాలుగు వైపులకు తరలిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో దాదాపు 8వేల మెట్రిక్ టన్నులు సేకరించి ఒకే వైపునకు తీసుకెళ్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నగరం చుట్టూ నాలుగు ప్రదేశాలను గుర్తించినట్లు వివరించారు. నగరంలోని చెత్తను నాలుగు వైపులకు పంపించడం ద్వారా రవాణా ఖర్చులు తగ్గుతాయన్నారు. హైదరాబాద్ నగరం, తెలంగాణ ప్రజల భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మూసీ నదిని ప్రక్షాళన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సియోల్‌లో చెయోంగ్ గయ్ చియోన్ నదిని ఆయన పరిశీలించారు.



# సెటైర్లు బంద్ చెయ్.. కేటీఆర్‌పై పొంగులేటి ఘాటు వ్యాఖ్యలు..

**హైదరాబాద్, అక్టోబర్ 21**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు మానేసి మంచి సలహాలు ఇవ్వాలని గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై అదే పనిగా నిరాధార ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ పై మంత్రి మండిపడ్డారు. రైతు బంధు, ప్రభుత్వ ఉద్యోగాలు, హైడ్రా, మూసీ నిర్వాసితుల విషయంలో కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని పొంగులేటి ధ్వజమెత్తారు.
అనుభవం లేకనే తప్పులు మీద తప్పులు చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లడం మానుకోవాలని హితవు పలికారు. రేవంత్ రెడ్డికి మంచి పాలనా దక్షిత ఉందని మంత్రి చెప్పుకొచ్చారు. తెలంగాణ జాతిపిత అని చెప్పుకునే కేసీఆర్‌కు ఏం అనుభవం ఉందో చెప్పాలని కేటీఆర్‌ను మంత్రి పొంగులేటి ప్రశ్నించారు. ఏం అనుభవం ఉందని ఆయన కాళేశ్వరం ప్రాజెక్ట్ డిజైన్ చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏం అనుభవం ఉందని బీఆర్ఎస్ ప్రభుత్వంలో పురపాలకశాఖ మంత్రిగా పని చేశావో చెప్పాలని కేటీఆర్‌కి సూచి ప్రశ్న వేశారు. మాజీ మంత్రి హరీశ్ రావు కూడా అనుభవం ఉండే మంత్రిగా చక్రం తిప్పారా అంటూ ధ్వజమెత్తారు. ప్రజలకు సేవ, మంచి చేయాలనే తపన ఉండాలని తప్పు అనుభవంతో పని లేదని పొంగులేటి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంచి చేయాలనే ఆలోచనతో ఉందని, తమపై ఇకనైనా తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని కేటీఆర్‌కు మంత్రి హితవు పలికారు. ఎవరైన్ని ప్రచారాలు చేసినా తెలంగాణ ప్రజలు వారి మాటలు నమ్మరని మంత్రి పొంగులేటి అన్నారు.ప్రస్తుతం మంత్రి పొంగులేటి సహా పలువురు మంత్రులు, అధికారుల బృందం దక్షిణ కొరియా దేశంలో పర్యటిస్తోంది. ఇవాళ(సోమవారం) ఆ దేశ రాజధాని సియోల్‌లో మంత్రులు, అధికారులు పర్యటించారు. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే రిసోర్స్ రికవరీ ప్లాంట్, చియంగ్ చు నదిని సందర్శించారు. ఈ సందర్భంగా మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు కోసం సియోల్‌లో యాన్, చియంగ్ చూ నదుల అభివృద్ధి ప్రాజెక్టులను మంత్రులు, అధికారులు అధ్యయనం చేస్తున్నారు.

# మనదేశంలో ఓ మాదరిగా..వారి దేశంలో మరోమాదిరి

## అందుకే దైత్యవేత్తలను కెనడా నుంచి రప్పించాం

## కెనడా తీరుపై అసమనం వ్యక్తం చేసిన మంత్రి జైశంకర్

న్యూఢిల్లీ,అక్టోబర్21(ఆర్ఎన్ఎ): భారత దౌత్యవేత్తలపై కెనడా ప్రభుత్వ చర్యలతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు క్షీణించిన క్రమంలో..తాజా పరిణామాలపై భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ స్పందించారు. పోలీసు విచారణలో భారత హైకమిషనర్ పాల్గొనాలని కెనడా కోరిందని.. అందుకే మన హైకమిషనర్‌తో పాటు దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించామని చెప్పారు. ఓ జాతీయ వార్తా ఛానెల్ నిర్వహించిన సదస్సులో పాల్గొన్న ఆయన.. ఆ దేశంతో సంబంధాలను ప్రస్తుతం అంచనా వేయడం కష్టమేనన్నారు. 'పోలీసు విచారణలో భారత హైకమిషనర్ పాల్గొనాలని కెనడా కోరింది. అందుకే మన హైకమిషనర్‌తోపాటు దౌత్యవేత్తలను ఉపసంహరించుకోవడాన్ని ఎంచుకున్నాం. దౌత్యవేత్తల సంక్షేమం, భద్రతకు సంబంధించి కెనడాలో ఏం జరుగుతుందనే విషయాలను తెలుసుకోవడం కెనడాకు ఇబ్బంది కరంగా మారినట్లు కనిపిస్తోంది. అదే భారత్‌లో.. కెనడా దౌత్యవేత్తలు మాత్రం మన సైన్యం, పోలీసుల సమాచారాన్ని స్వేచ్ఛగా సేకరించడం, నిర్దేశిత పౌరులను కెనడాలో అడ్డుకునేందుకు మాత్రం ఎటువంటి చర్యలుండవు ' అని కెనడా తీరుపై జైశంకర్ మండిపడ్డారు. 'అక్కడా, ఇక్కడా వారి తీరు భిన్నంగా ఉంది. భారత్‌కు చెందిన నేతలు, దౌత్యవేత్తలను మీ పౌరులు బహిరంగంగా బెదిరిస్తున్నారు అని మనం చెబితే.. వాక్ స్వాతంత్య్రం అంటారు. భారత హైకమిషనర్‌ను బెదిరించినా భావ ప్రకటనా స్వేచ్ఛ కింద పరిగణించాలని అంటున్నారు. అదే భారత్‌లోని కెనడా దౌత్యవేత్త సౌత్‌బ్లాక్ నుంచి కోపంతో బయటకు వచ్చారని ఓ భారత జర్నలిస్టు పేర్కొంటే మాత్రం.. విదేశీ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. వారి దేశంలో ఒక మాదిరిగా వ్యవహరిస్తాం. విదేశాల్లో అవి మీకు వర్తించవు అని అంటున్నారు. ఇదీ మారుతున్న ప్రపంచంలో చోటుచేసుకుంటున్న పరిస్థితులు' అని కెనడాను ఉద్దేశిస్తూ భారత విదేశాంగ మంత్రి చురకలు అంటించారు. 1945 తర్వాత ప్రపంచంపై పాశ్చాత్య దేశాల ప్రభావం ఎక్కువగా ఉండేదన్న జైశంకర్.. గడిచిన 20-25 ఏళ్లలో పరిస్థితుల్లో మార్పు వచ్చిందన్నారు. పాశ్చాత్యేతర దేశాల వాటా, భాగస్వామ్యం, ప్రభావం పెరిగిందని.. ఈ నేపథ్యంలో వివాదాలు, ఘర్షణలు, వాదనలు సహజమేనన్నారు. ఈ క్రమంలో కొన్ని దేశాల మధ్య సంబంధాలు అంత సాఫీగా ఉండవని విదేశాంగ మంత్రి అంచనా వేశారు.



# కెసిఆర్ అప్పులకు నెలకు 6వేల కోట్ల వడ్డీ

నిజామాబాద్,అక్టోబర్21: మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణపై చేసిన అప్పులకు నెలకు రూ. 6వేల కోట్లు వడ్డీ చెల్లిస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వడ్డీలు ఎంత భారం అయినప్పటికీ తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వస్తుందని స్పష్టం చేశారు. నూడ ఛైర్మన్ కేశ వేణు ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, టిపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ,ప్రభుత్వ సలహా దారులు షబ్బీర్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ...గ్రూప్-1 పరీక్షల విషయంలో బీఆర్ఎస్ నేతలు విద్యార్థులను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిష్టను మసకబార్చే ప్రయత్నం చేశారని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు అభినందనీయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని చెప్పారు. నిజామాబాద్ జిల్లాపై సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక మక్కువ ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. 'జిల్లాకు అత్యధికంగా కేటాయించిన నామినేటెడ్ పోస్టులే ఇందుకు నిదర్శనం. రాష్ట్ర ప్రభుత్వంపై కొన్ని మీడియా సంస్థలు , సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విష ప్రచారాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకోవాలి. గడిచిన పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అధ్వానంగా మార్చింది. కేసీఆర్ హయాంలో ఏ ఒక్క హామీ అమలు కాలేదు. కేసీఆర్ ఒక నియంతలా రాష్టాన్ని పరిపాలించాడు కాబట్టే ప్రజలు సరైన బుద్ధి చెప్పారు. రానున్న గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీను గెలిపించాలి' అని మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు.

# మంత్రి చేయల్సిన పనులేనా ఇవి?

## రోడ్డెక్కి ధర్నలు చేయడం సబబేనా

## బండి సంజయ్‌పై కడియం ఘాటు విమర్శలు

జనగామ,అక్టోబర్21: కేంద్రమంత్రి అన్న ఇంగితం లేకుండా బండి సంజయ్ ఇష్టం వచ్చినట్లుగా రోడ్లపై ధర్నాలు చేయడమేమిటని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘాటు వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడతూ.. బండి సంజయ్ కేంద్రమంత్రి అని మరిచిపోయి సిగ్గు లేకుండా నడిరోడ్లపై దాడులు చేస్తున్నారని.. జ్ఞానం ఉందా అంటూ విరుచుకుపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేయాల్సింది పోయి రోడ్డు మీద కూర్చోవడం పద్ధతేనా అని నిలదీశారు. తెలంగాణ అభివృద్ధిపై బీఆర్ఎస్‌కు, బీజేపీకి ప్రేమ లేదని.. అధికారం కోసం పోటీపడుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి చక్కగా పరిపాలిస్తున్నారని అన్న ఎమ్మెల్యే.. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. ఏడు లక్షల కోట్ల అప్పులలో రాష్ట్రం ఉందన్నారు. వడ్డీలు, జీతాలు, పెన్షన్లు, అభివృద్ధి కార్యక్రమాలకు మిగులుబాటు లేదని.. సర్దుబాటు చేసుకునే పరిస్థితి ఉందన్నారు. రేవంత్ రెడ్డి సంకల్పానికి మనందరం సపోర్టుగా నిలవాలన్నారు. ఆయన ధైర్యంగా ముందుకు వెళ్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ మాయమాటలు నమ్మితే నష్టపోతామన్నారు. బీఆర్ఎస్ మొసలి కన్నీరు కారుస్తోందని వ్యాఖ్యలు చేశారు. ఐదేండ్లలో కల్వకుంట్ల కుటుంబం దోపిడి చేసిందని ఆరోపించారు. 2014లో కేసీఆర్ కుటుంబం మొత్తం ఆస్తులు ఎంత.. ఇప్పుడు కేసీఆర్ ఆస్తులు ఎంత.. దమ్ముంటే ప్రజల ముందుకు చర్చకు రావాలని సవాల్ విసిరారు. హరీష్ రావు నిజాయితీ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారు సిగ్గుందా అంటూ మండిపడ్డారు. జనగామలో ప్రతాపరెడ్డి నాయకత్వంలో వచ్చే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని ఆకాంక్షించారు. 10 ఏళ్లలో ఒక్క డీఎస్సీ నిర్వహించని బీఆర్ఎస్‌కు కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అమాయకులైన నిరుద్యోగులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు, కేటీఆర్‌లు.. బీజేపీ పార్టీలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్ ఒకరిపై ఒకరు పోటీ పడుతున్నారన్నారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ముప్పేట దాడులు చేస్తున్నాయన్నారు. రేవంత్ రెడ్డి సంకల్పానికి ప్రతి ఒక్కరు అండగా నిలబడాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. శనివారంగ్రూప్-1 అభ్యర్థులు హైదరాబాద్‌లో నిర్వహించిన చలో సచివాలయం ముట్టడి ర్యాలీలో బండి సంజయ్ పాల్గొన్నారు. దాదాపు నాలుగు గంటల పాటు ఉద్రిక్తత మధ్య జరిగిన ర్యాలీలో బండి సంజయ్‌ని పోలీసులు అదుపులో తీసుకొని.. బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి తరలించారు. జీవో నెంబర్ 29ని రద్దు చేసి జీవో నెం 55ను అమలు చేయాలంటూ నిరుద్యోగులు ఆందోళన లకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. వీరి నిరసనకు బండి సంజయ్ మద్దతు తెలిపారు. బండి సంజయ్‌తో పాటు బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున అశోక్‌నగర్ చేరుకుని ఆందోళన చేస్తున్న అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు. దీంతో వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని కేంద్రమంత్రిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. చివరకు తెలుగు తల్లి ÷÷-లఓల్గ÷వర్ వద్ద బండిసంజయ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం అక్కడి నుంచి బీజేపీ కార్యాలయానికి కేంద్రమంత్రిని తరలించారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు





**హైదరాబాద్, అక్టోబర్ 21**

బీఆర్ఎస్ నేత, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై పటాన్ చెరు పీఎస్?లో కేసు నమోదు అయ్యింది. యాదాద్రి ఆలయంలో రీల్స్ చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై విశ్వ హిందు పరిషత్ (వీహెచ్?పీ) నేత సుభాష్ చంద్ర పోలీసులకు ఫిర్యాదు చేశారు.హిందువుల మనోభావాల దెబ్బతినేలా కౌశిక్ రెడ్డి వ్యవహరించారని.. ఈ మేరకు ఆయనపై చర్యలు తీసుకోవాలని పిటిషన్?లో కోరారు. సుభాష్ చంద్ర ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై పటాన్ చెరు పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, శేరిలింగపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో వివాదం జరిగిన సమయంలోనూ కౌశిక్ రెడ్డిపై కేసు నమోదైన విషయం తెలిసిందే. అప్పుడు పోలీసు విధులకు ఆటంకం కలిగించారన్న ఆరోపణలపై కేసు నమోదు కాగా.. తాజాగా యాదాద్రిలో రీల్స్ చేయడంతో కౌశిక్ రెడ్డిపై ఎఫ్ఐర్ ఫైల్ అయ్యింది.

# గ్రూప్ -1 పరీక్ష ముందుకు పోదు..

**,హైదరాబాద్, అక్టోబర్ 21**



గ్రూప్-1 పరీక్షలు ముందుకు వెళ్లే పరీక్షలేమి కావవని, ఇటు ఇటు ఊగి చివరకు ఎక్కడి నుంచి ప్రారంభమైందో అక్కడికే వచ్చి చేరుకునేలా కనిపిస్తోందని ఎమ్మెల్సీ తీన్మార్?మల్లన్న అన్నారు.జీవో నెంబర్ 29 ద్వారా బీసీలకు తీవ్ర అన్యాయం జరిగే ప్రమాదం ఉందన్నారు. రాజ్?భవన్?లో బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం నేతలు జాజుల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, కుందారం గణేష్ చారి, చెరుకు సుధాకర్ గవర్నర్ జిష్ణుదేవ్?వర్మను కలిశారు. అనంతరం మల్లన్న మాట్లాడుతూ.. ఇప్పటికే బీసీలమంతా ఏకమయ్యామని, తమ నాయకుడు రాహుల్ గాంధీ ఆశయాలను తెలంగాణలో నెరవేర్చబోతున్నామన్నారు.
ఈ ఆశయాలకు విరుద్ధంగా ప్రభుత్వం పని చేసినా లేక ప్రభుత్వంలోని ఎవరూ పని చేస్తే మేమంతా చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా ఎస్సీ, ఎస్టీ, బీసీ వ్యతిరేక విధానం మార్చుకోవాలని లేకుంటే మాజీ సీఎం కేసీఆర్?కు ఏ గతి పట్టిందో ఈ ప్రభుత్వానికి అదే గతి పడుతుందని వార్నింగ్?ఇచ్చారు. జీవో 29 ఓ చీకటి జీవో అని, ఇది బీసీల బతుకులను నాశం చేసే జీవో అన్నారు. దీన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# ఖమ్మం రైల్వే స్టేషన్ అభివృద్ధికి పూర్తి సహకారమందిస్తా.

**ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**
**స్టేషన్ ప్రాంగణమంతా కలియతిరిగి నూతన నిర్మాణ పనుల పరిశీలన ...**
**అదనపు పార్కింగ్ స్థలం కోసం కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ...**
**క్యాంటీన్ ఏర్పాటుకు అభయం**





**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 21 (అక్షరంన్యూస్)**
ఖమ్మం: జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తానని, కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ఆయన రైల్వే స్టేషన్ను సందర్శించారు. ఈ సందర్భంగా నిర్మాణ%శీ%లో ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఎస్కలేటర్, ఎలివేటర్, ప్రయాణికుల విశ్రాంతి భవనాన్ని పరిశీలించారు. రెండు ప్లాట్ ఫాంలపై కలియతిరిగి వసతులు పరిశీలించారు. ప్రయాణికులతో మాట్లాడి సౌకర్యాలు, లోటుపాట్లపై ఆరా తీశారు. పనులు నాణ్యతగా జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. కొత్తగా క్యాంటీన్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ప్రయాణికుల, అధికారుల వాహనాల పార్కింగ్ సమస్య తెలుసుకున్న ఎంపీ స్పందిస్తూ..స్టేషన్ సమీపంలో ఉన్న స్థలాన్ని కేటాయించేలా కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్తానని అభయమిచ్చారు. అలాగే ప్రయాణికుల ప్రయివేట్ పార్కింగ్ కేంద్రాన్ని సందర్శించి.. టోకెన్ ధరలు తెలుసుకున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం అధిక రుసుమును తగ్గించేలా రైల్వే జీఎంతో మాట్లాడుతానని తెలిపారు.
స్టూడెంట్స్..ఫెసిలిటీస్ కైసే హై..
రైల్వే స్టేషన్ మొదటి ప్లాట్ ఫాం పై..పదుల సంఖ్యలో లగేజీల్తో ఎదురుచూస్తున్న విద్యార్థుల వద్దకు వెళ్లి ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి పలకరించారు. తాము పశ్చిమబెంగాల్ రాష్ట్రం నుంచి వచ్చినట్లు వారంతా తెలిపారు. కైసే హెూ.. అచ్చే హెూ. యహాపర్ సహులతే కైసే హై( ఇక్కడ సౌకర్యాలు బావున్నాయా) అంటూ..ఆరా తీశారు.

మానవత్వం చాటిన ఎంపీ..
ఖమ్మం రైల్వే స్టేషన్ రెండో ప్లాట్ ఫాం పై ఎంపీ రఘురా%శీ% రెడ్డి పరిశీలించి వస్తు%శీ%డగా అప్పటికే ప్రమాద వశాత్తు పట్టాలాపై పడిపోయిన మహిళా ప్రయాణికురాలిని ప్లాట్ ఫాం పైకి చేర్చగా.. ఎంపీ హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. జనగాం జిల్లా నవాబ్ పేటకు చెందిన నాగమణి అనే ఈమెకు ప్రాథమిక చికిత్స చేయించి ఆస్పత్రికి తరలించాలని అధికారులకు సూచించారు. అలాగే జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటె%శీ%డెంట్ తో ఫోన్లో మాట్లాడి.. మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కా%శీ%గ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మైనార్టీ నాయకులు ఎండి. ముస్తఫా, నాయకులు మిక్కిలినేని నరేందర్, అనంత రెడ్డి, ఉమ్మినేని కృష్ణ, పాపా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అయోడిన్ కలిగి ఉన్న ఉప్పునే నిత్యం భుజించాలి.



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 21(అక్షరం న్యూస్ )**
ప్రతి కుటుంబం నిత్యం వంటకాలలో ఉపయోగించే ఉప్పులో అయోడిన్ కలిగి ఉండాలని,అయోడిన్ కలిగిన ఉప్పునే నిత్యం భుజించాలని లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ బి. ఆలోచన అన్నారు.సోమవారం నాడు ప్రపంచ అయోడిన్ లోపాల రుగ్మతల నివారణ దినోత్సవం పురస్కరించుకొని బిజినపల్లి మండల పరిధిలోని మంగనూరు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో అయోడిన్ ఉప్పు వినియోగం యొక్క ప్రాధాన్యతపై ప్రజా అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ అయోడిన్ ఉప్పును ఐదు గ్రాముల వరకు ప్రతి రోజూ భూజించాలని, వంటకాలు పూర్తయిన తదుపరి చివరగా అయోడిన్ కలిగిన ఉప్పును వేయాలని అన్నారు. ఉప్పు పాత్రలకు గట్టి మూతలు బిగించాలన్నారు.అయోడిన్ లోపం వల్ల చిన్న పిల్లల్లో చురుకుదనం,మేధాశక్తి లోపించడం శారీరక మానసిక, పెరుగుదల లోపం, గర్భవతులకు మృత శిష్యులు జననం,గర్భం పెరగకపోవడం, గర్భ స్రావాలు,గాయిటర్ వ్యాధి నివారించుటకు అయోడిన్ కలిగిన ఉప్పును తప్పనిసరిగా భుజించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు బాలమని ఆరోగ్య కార్యకర్తలు అబ్దుల్ సలీం,యాదగిరి అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేయు అథ్లెటిక్స్ (క్రాస్ కంట్రీ ) పోటీలో ప్రియదర్శిని విద్యార్థి కి మొదటి స్థానం



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/అక్టోబర్.21/ అక్షరం న్యూస్**
కాకతీయ యూనిర్సిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నిర్వహించిన అథ్లెటిక్స్ (క్రాస్ కంట్రీ ) పోటీలో 10 కిలోమీటర్ల విభాగంలో స్థానిక ప్రియదర్శిని డిగ్రీ , పీ.జీ కళాశాల కు చెందిన బికాం మొదటి సంవత్సరం చదువుతున్న మాలోత్ అఖిల్ ప్రథమ స్థానం కైవసం చేసుకొని త్వరలో జరగబోయే ఆలిండియా యూనివర్సిటీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భముగా అఖిల్ ను సోమవారం సాయంత్రం కళాశాల ఆవరణలో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ శ్రీరామనేని చలపతిరావు , ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నయీం పాషా మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానం సాధించి ఆలిండియా యూనివర్సిటీ పోటీలకు తమ కళాశాల నుండి ఇద్దరు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్, పి.డి కాశిమల్ల రమేష్, మరియు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## పనులు చేయకుండా బిల్లులు పెట్టి ప్రజా ధనాన్ని లూటీ చేసే ఆలోచనలు విరమించుకోవాలి..

వైరా మున్సిపాలిటీ లో అవినీతి పై సమగ్ర దర్యాప్తు జరపాలి..



**ఖమ్మం/ వైరా అక్టోబర్ 21 (అక్షరంన్యూస్)**
వైరా మున్సిపాలిటీ పరిధిలో పనులు చేయకుండా బిల్లులు పెట్టి ప్రజా ధనాన్ని లూటీ చేయుటకు ప్రయత్నాలు చేయడం పై సిపిఎం, టిఆర్ఎస్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కమీషనర్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా నిర్వహించారు. అధికార పార్టీ నేతలు అధికారులను బెదిరించి అక్రమ పద్ధతుల్లో బిల్లులు పెట్టి ప్రజా ధనాన్ని లూటీ చేయుటకు ప్రయత్నాలు చేయడం సరికాదని అన్నారు.వైరా మున్సిపాలిటీ పరిధిలో ప్రజలపై ఇంటి పన్నులు భారం వేసి, మున్సిపాలిటీ అభివృద్ధి నిధులు నుంచి పనులు చేయకుండా, ప్రజలు స్వచ్ఛందంగా శ్రమదానం ద్వారా పనులు చేసుకుంటే
ఆ పనులు కూడా మున్సిపాలిటీ నిధులు నుంచి డ్రా చేయాలని కమీషనర్ కార్యాలయం లో ప్రయత్నాలు చేస్తున్నారు అని సమాచారం రావడంతో ధర్నా నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలో అనేక రహదారులు, డ్రైనేజీ నిర్మాణం మధ్యలో ఆగిపోయింది వాటిని పూర్తి చేయకుండా బిల్లులు పెట్టి ప్రజా ధనాన్ని ఏవిధంగా లూటీ చేస్తారని కమీషనర్ వేణు ను ప్రశ్నించారు, ఈ కార్యక్రమంలో
సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, సిపిఎం పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, మల్లెంపాటి రామారావు, ఇమ్మడి సుధీర్,దొంతి బోయిన గోపి,గుమ్మా నరిసింహరావు కొంగర సుధాకర్ పైడిపల్లి సాంబశివరావు, కామినేని రవి, యనమద్ది రామకృష్ణ వడ్లమూడి మధు, పల్లె బోయిన వెంకటేశ్వరరావు, వెల్పుల రాములు తదితరులు పాల్గొన్నారు

## సోయా కొనుగోలు కేంద్రాన్ని పర్శిలించిన ఎమ్మెల్యే కాంతారావు

**మద్నూర్ /అక్టోబర్ 21 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**



మద్నూర్ కేంద్రంలోని మార్కెట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సోయా కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కాంతారావు పర్శిలించారు. సోమవారం రోజున కొనుగోలు కేంద్రంలో ఎమ్మెల్యే కాంతారావు ప్రభుత్వం ద్వారా కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరారు. రైతులు పండించిన సోయను నేరుగా మార్కెట్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో అమ్ముకొని లాభర్జనలు పొందాలని కోరారు. బయట వ్యాపారాలు తక్కువ ధరతో కొనుగోలు చేస్తున్న విషయాన్నీ తెలిపారు. రైతులు కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్ముకుండా ప్రభుత్వ కాటలో సోయలు అమ్ముకొని అధిక ధరలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాంతారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దరస్వర్ సాయిలు, యువ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి పటేల్, సచిన్, సాయి బాబా కామట్ వార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శివాజీ రాథోడ్, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్ , సురేష్ జుబ్రే, నాగేష్ పటేల్, తైదల్వార్ రాజు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతన్నలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కి ఘన సన్మానం..

**5 కోట్ల విలువ బీటీ రోడ్డు పంచాయతీరాజ్ నిధులు మంజూరు..**

ఖమ్మం/వైరా అక్టోబర్ 21 (అక్షరంన్యూస్)
మండల కేంద్రమైన కొనిజర్ల గ్రామం నుండి తనికెళ్ల గ్రామం వరకు సుమారు నాలుగు కిలోమీటర్లు (రామాలయం నుండి) 5 కోట్ల రూపాయల విలువ గల బీటీ రోడ్డు పంచాయతీరాజ్ నిధులతో మంజూరు చేసినందుకు గాను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ని జిల్లా కాంగ్రెస్ నాయకులు కొనిజర్ల మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో
కాంగ్రెస్ నాయకులు గుత్త వెంకటేశ్వర్లు, కొనిజర్ల మండల నాయకులు కొలిపాక వెంకటేశ్వర్లు, మల్లుపల్లి మాజీ సర్పంచ్ రేపాల వెంకటి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నిర్వహించిన కోమరంభీం వర్ధంతి వేడుకలు




**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ అక్టోబర్ 21(అక్షరం న్యూస్)**
గంగారం మండలం కామారం గ్రామంలో కొమురమ్ భీమ్ 84 వ వర్ధంతి సభ లో ఆదివాసి హక్కుల పోరాట వీరుడు భీమ్ చిత్ర పటానికి పూలతో ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమం లో వక్తలు మాట్లాడుతు ఆనాటి ఆదివాసి ఉద్యమ వీరుల పోరాటలను స్ఫూర్తి గా తీసుకోని నేటి యువత ఆదివాసుల హక్కుల కొరకై ఉద్యమాలకు సిద్దంగా ఉండాలని చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమం లో గ్రామ దొర, పటేల్ అయిన బర్ల. మల్లయ్య,ఈక లక్ష్మీనారాయణ ఈక. రాంచందర్, ఈసం. రామారావు,గోగ్గాలా. నర్సయ్య, సనప. రమేష్, ఈక. జగ్గారావు, ఈక. సత్యం, ఈక. సతీష్, ఉపాధ్యాయులు -నాగేశ్వర్ రావు, బర్ల. రవి, గ్రామ పెద్దల, మహిళ సభ్యులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## గిరిజన హక్కుల సాధనకై సిద్ధం కావాలి...

**లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్**



కల్లూరు:మండలం లో (ఎల్.హెచ్.పి.ఎస్.) జిల్లా అధ్యక్షుడు. ధర్మసోత్.దశరథ్ నాయక్ అధ్యక్షతన జరిగిన సంఘ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ మాట్లాడుతూ.. ఎస్టి లలో గెలిచిన లంబాడి సామాజిక వర్గానికి ప్రభుత్వంలో మంత్రివర్గం భాగ్య స్వామి చేయాలని అన్నారు
ప్రతి తండా మరియు గూడెం గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలి.. ఎస్టి సబ్ ప్లాన్ నిధులను మంజూరు చేసి ఎస్టిల అభివృద్ధి కొరకు మాత్రమే ఉపయోగించాలి.. మైదాన ప్రాంతాలలో ఐటీడీలను ఏర్పాటు చేయాలి. ఏజెన్సీ ప్రాంతాలలో 100% ఏజెన్సీ చట్టాలను అమలు చేయాలి . ఎస్టీ కార్పొరేషన్ లోన్లు, ట్రైకార్ లోన్లు మంజూరి చేయాలి. కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి.కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ప్రైవేట్ ఏజెన్సీలను రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలి. హాస్టల్ లలో చదువుకునే విద్యార్థులకు పెరిగిన నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు 100 రూపాయల వరకు పెంచాలి.పై సమస్య లపై ప్రభుత్వం స్పందించకపోతే ప్రభుత్వంతో లడాయి కి సిద్ధం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో. నంగార బేరి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గుగులోతు కృష్ణా నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరద్ నాయక్ భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు. గుగులోతు. కేశవ నాయక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ నందు నాయక్,కల్లూరు మండల అధ్యక్షుడు బానోతు నందు నాయక్,వైరా నియోజకవర్గ అధ్యక్షుడు లకావత్ నాగేశ్వరావు నాయక్,తల్లాడ మండల అధ్యక్షుడు భూక్య రవి నాయక్, రోశయ్య నాయక్, జానకి రామ్ నాయక్, సాయిరాం నాయక్, శీను నాయక్, రాము నాయక్,
శివా నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

**నాగర్ కర్నూల్ జిల్లా/ తెలకపల్లి/అక్టోబర్ 21(అక్షరం న్యూస్ )**



అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై బి నరేష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని నడిగడ్డ గ్రామంలోని దుందుభి వాగు నుండి తెలకపల్లి మండలం కేంద్రం మీదుగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న కమ్మ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ ను మండల కేంద్రంలోని గురుకుల బాలికల( బ్రిడ్జి) పాఠశాల దగ్గర అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ తప్పేట రోహిత్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.

## ఆరోగ్య కార్యక్రమాల పూర్తి నిర్వహణ ఆశాలదే

### ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ కొరకు పక్కా నమోదుకు చర్యలు డిఎం.హెచ్.ఓ: డా. భాస్కర్ నాయక్



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.21/అక్షరం న్యూస్**
జాతీయ హెల్త్ మిషన్ సూచనల మేరకు జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న చికిత్సా అమలును పక్కా ప్రణాళికతో ముందుకు తీసుకెళ్ళి అమలుకు నమోదు ప్రక్రియ ను చేసెందుకు జిల్లాలోని 1411 మంది అశాలకు నమోదు పుస్తకాలను అందించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ వివరించారు. ఇందులో స్త్రీ ఆరోగ్యం, శిశు ఆరోగ్యం, నీరు, పారిశుధ్యం, రోగనిరోధక శక్తి, పోషక విలువలు వంటి సేవలను ఆశాల ద్వారా అందించడం, స్థానికంగా వచ్చే రోగాలతోబాటు అంటు రోగాలను నిరోధించడం, వాటి వ్యాప్తిని అరికట్టడం సమీకృత ప్రాథమిక ఆరోగ్య రక్షణ పొందే వీలు కల్పించడం. అన్ని రకాల సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం, వాటిని ఆరోగ్య మిషన్ ద్వారా అందించిన నమూనా ప్రకారం నమోదు చేయడం అశాల బాధ్యత అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి డాక్టర్ భాస్కర్ నాయక్, డిప్యూటీ డిఎం. హెచ్.ఓ డా సుకృత , పిఓ.సీహెచ్.ఐ డా. బాలాజీ, డాక్టర్ మధువన్, జిల్లాలోని ఆశాలు పాల్గొన్నారు.

## మద్నూర్ పోలీస్ స్టేషన్ లో అమర వీరులకు నివాళులు




**మద్నూర్ / అక్టోబర్ 21 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసి అమరులైన పోలీసులకు మద్నూర్ పోలీస్ స్టేషన్ లో పోలీస్ అమర వీరులకు నివాళులు అర్పించడం జరిగింది. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం ( పోలీస్ ఫ్లాగ్ డే ) నిర్వహించారు. ఎస్సై విజయ్ కొండా అమరుల స్థూప చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్సై విజయ్ కొండా, సాయన్న జంధార్, విట్టల్, సాయిలు, ఓంకార్, సాయిలు, బండివార్ గోవింద్, శంకర్ పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సైకిల్, కుట్టుమిషన్ పంపిణి

కొడకండ్ల,అక్టోబర్21(అక్షరం న్యూస్):కొడకండ్ల టౌన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోసోమవారం రోజున జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన ధరావత్ శిరీష ఆరో తరగతి చదువుతూ కడగుట్ట తండా నుండి కాలినడకన వస్తున్నందున ఆ అమ్మాయి పడుతున్న ఇబ్బందిని గుర్తించి కొడకండ్ల లయన్స్ క్లబ్ తరపున సైకిల్ పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా కొడకండ్ల గ్రామానికి చెందిన పేద మహిళ పల్లె యాక లక్ష్మి కి కుట్టుమిషన్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.



# శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం

-పటిష్టమైన శాంతిభద్రతలతోనే అభివృద్ధి సాధ్యం
- జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్
-విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు మరువలేనివి - ఎస్పీ రోహిత్ రాజు ..







**భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/అక్టోబర్ 21/అక్షరం న్యూస్ :**
విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) ను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ అమరవీరుల దినోత్సవం(ఫ్లాగ్ డే) సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కలెక్టర్ ని ఆహ్వానించిన అనంతరం పెరేడ్ కమాండర్ లాల్ బాబు ఆధ్వర్యంలోని సాయుధ దళ పోలీసులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘవిద్రోహశక్తులచే పోరాడి చనిపోయిన పోలీస్ పోలీసు అమర వీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్పందించి ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించడంలో ఎల్లప్పుడు పోలీస్ శాఖ ముందు ఉంటుందని అన్నారు. శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉండటమే ప్రధాన కారణమని అన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని,శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారాని ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగల్ని కూడా త్యజించి, ప్రజల కోసం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలని సైతం పణంగా పెట్టి సంఘ విద్రోహశక్తులచే పోరాడి వీరమరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత అని తెలిపారు. అక్టోబర్ 21 అంటే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం.1959లో చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇదని తెలిపారు. ఈ సమరంలో 10 మంది జవాన్లు అమరులయ్యారని,1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులోని అక్షయచిన్ ప్రాంతంలో సుమారుగా 16,000 అడుగుల ఎత్తులో తీవ్రమైన చలిలో కాపలా కాస్తున్న సిఆర్‌పిఎఫ్ జవాన్లు, దురాక్రమణకు ప్రయత్నించిన చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి వీర జవాన్లు ప్రాణాలర్పించడం జరిగిందని తెలిపారు. అప్పటినుంచి దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరించుకుంటూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని తెలిపారు. పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుంది అనడానికి మన రాష్ట్రమే నిదర్శన%శీ%. పోలీసుల త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా భౌతిక రక్షణ నుండి, సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ కార్యదీక్షతో,సేవాభావంతో పని చేస్తుందని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివి చెప్పారు. అమర వీరులయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31జాతీయ ఐక్యతా దినోత్సవం వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఈ సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా తీవ్రవాదులు, సంఘ విద్రోహక శక్తుల చేతుల్లో అమరులయిన 214 మంది పేర్లను అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి. సాయి మనోహర్ చదివి వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్,ఎస్పీ గార్లతో పాటు అక్కడ పాల్గొన్న అధికారులంతా అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.సాయి మనోహర్, డిఎస్పీలు చంద్రభాను, రెహమాన్, మల్లయ్యస్వామి, రవీందర్ రెడ్డి, సతీష్ కుమార్, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, సీఐలు,ఆర్ఐలు, ఎస్సైలు,పోలీస్ కార్యాలయ సిబ్బంది,స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారాలతో ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ నేతలు

## సన్నరకం వడ్లకు ఈ సీజన్ నుండే 500 వందల బోనస్
## త్వరలోనే రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ
## పత్రికా మీడియా సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణరావు



**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 21 అక్షరం న్యూస్**
బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మతిస్థిమితం లేకుండా పోయిందని విమర్శించారు రైతు రుణమాఫీ జరగలేదని రైతుబంధు ఇవ్వలేదని కేటీఆర్ పిలుపు ఇవ్వడంతో ఆయన తాబేదారులు అక్కడక్కడ ధర్నాలు చేశారని అన్నారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు జిల్లా కేంద్రంలోని ఆర్.కే గార్డెన్స్ లో సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పత్రికా మరియు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ చేయలేదని బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాన్ని విమర్శించారు తప్పుడు ప్రచారాలను మానుకోవాలని హితవు పలికారు సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధర్నాలు చేసే ముందు ఒక్కసారి ఆలోచించాలని గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రెండుసార్లు రైతు రుణమాఫీ చేస్తామని మోసం చేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు 2014 ఎన్నికల సమయంలో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని 7 విడతల వారీగా చేయడంతో చేసిన రుణమాఫీ వడ్డీకి కూడా సరిపోలేదన్నారు 2018 ఎన్నికల సమయంలో 2019లో రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ ప్రభుత్వం 2021 వరకు రుణమాఫీ ఊసే ఎత్తలేదన్నారు అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి వల్ల చేసిన రుణమాఫీ 50 శాతానికి మించలేదన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే 70 శాతం పైగా రైతులకు రుణమాఫీ చేశామని తెలిపారు బిఆర్ఎస్ నాయకులకు ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు గతంలో వారి ప్రభుత్వ హయంలో రైస్ మిల్లర్లతో కుమ్మక్కై క్వింటాలకు 10 నుండి 20 కిలోల వడ్ల కటింగ్ చేసిన బిఆర్ఎస్ నాయకులు ఏ ముఖం పెట్టుకొని రైతుల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి మోసం చేసి పారిపోయే పార్టీ కాదని ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేస్తామని రైతు భరోసాను అందిస్తామని సన్న వడ్లకు ఈ సీజన్ నుండే 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని స్పష్టం చేశారు.బిఆర్ఎస్ పార్టీ అంటేనే అబద్ధాల పార్టీ అని అన్నారు.అబద్ధాలు చెప్పడం.మోసం చేయడంలో ఆ పార్టీకి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఇవ్వచ్చని అన్నారు ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ లోనూ శీలం కోటారెడ్డికి ప్రత్యేక స్థానమే..



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 21 (అక్షరంన్యూస్)**
ఆయన ఏ పార్టీలో ఉన్నప్పటికీ ప్రత్యేక గుర్తింపు ఉంటుందనడానికి ఎటువంటి సందేహం లేదు. అది బీఆర్ఎస్ అయినా, కాంగ్రెస్ అయినా మరొక పార్టీ ఏదైనా అభివృద్ధే ఆయన మంత్రం. ఆయా పార్టీల మంత్రులు, ముఖ్య నేతలకు తలలో నాలుకల ఉంటాడు. గ్రామాన్ని, పార్టీని అభివృద్ధి చేయాలన్నదే ఆయన సంకల్పం. ఆయనే తల్లాడ మండలం రామానుజవరం మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి. గ్రామాన్ని అన్ని రంగాల్లో సొంత ఖర్చులతో సుందరంగా తీర్చిదిద్దిన ఆయన ఇటీవల రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రజలందరితోను సౌమ్యుడుగా ఉండే ఆయనను గౌరవించడంతోపాటు ఏ పార్టీ వారైనా ఆయనకు ప్రత్యేక స్థానం ఉంది. ఇటీవల ఆయన తండ్రి నాగిరెడ్డి మరణించడంతో విషయాన్ని మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో దశదినకర్మకు మంత్రి హాజరు కావాల్సి ఉండగా విదేశీ పర్యటన నేపథ్యంలో రాలేకపోయారు. దీంతో మంత్రి ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డిని ఆయన కోసం హైదరాబాదు నుంచి హుటా హుటీనా పంపించారు. ఏ పార్టీలో ఉన్నప్పటికీ ఆయన స్థానం గురించి ప్రజలు చెప్పుకోవటం విశేషం. అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఆయన మరలా ప్రజా ప్రతినిధిగా వచ్చే అవకాశం మెండుగా కనిపిస్తుంది.

# 23న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

## రూ. 7వేల కోట్లఫీజు రివంబర్స్మెంట్ , స్కాలర్షిప్స్ ప్రభుత్వం బకాయి
## ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి: ఎస్.కె.ఫహీమ్ దాదా

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.21/ అక్షరం న్యూస్ :**
అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 23 న కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ,స్కాలర్షిప్స్ బకాయిలు చెల్లించక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాక ఇటు ప్రైవేటు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వక పై చదువులు చదువుకోవాలన్న చదవలేని స్థితిలో విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నారని ,7వేల కోట్లు పైకి ఫీజు రివంబర్స్మెంట్ ,స్కాలర్షిప్స్ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం బకాయి ఉందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం బకాయిలు విడుదల చేయక విద్యార్థిని విద్యార్థుల ఉసురు పోసుకుందని, అదే దారిలో కాంగ్రెస్ ప్రభుత్వం నడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ఇస్తామని చెప్పిందని,కానీ ఇప్పటివరకు చేయకపోవడం బాధాకర విషయమని రేపు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంతో అయినా కాంగ్రెస్ ప్రభుత్వం బచాయిలు చెల్లించి చిత్తశుద్ధి చూపించాలని, లేనిపక్షంలోఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రసూల్ పాషా, రణధీర్, శివ,నాగరాజు వెంకట్, విజయ్ కాంత్, తదితరులు పాల్గొన్నారు.



# నల్సా హెల్ప్ లైన్ స్టిక్కర్ ను ఆవిష్కరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

## న్యాయ సలహాలను నివృత్తి కోస టోల్ ఫ్రీ నెం.15100 ను సద్వినియోగం చేసుకోవాలి న్యాయమూర్తి : పి.వసంత్



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.21/ అక్షరం న్యూస్**
తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారు జారీచేసిన హెల్ప్ లైన్ నెంబర్ 15100 ను విస్తృతంగా ప్రజల్లో ప్రచారం చేసేందుకు రూపొందించిన స్టిక్కర్లను సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.వసంత్ ఆవిష్కరించారు. ఈ స్టిక్కర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా బస్టాండ్, బస్సులలో మరియు ట్యాక్స్ స్టాండ్లు, హాస్పిటల్, కలెక్టర్ కార్యాలయం మరియు ఎమ్మార్వో ఆఫీస్, బ్యాంకు, జైళ్లు,పోలీస్ స్టేషన్, తదితర రద్దీ ప్రదేశాలలో ప్రదర్శిస్తారని తెలిపారు. ఉచిత న్యాయ సలహాలు, సందేహాలను నివృత్తి చేసుకోవడం కోసం ప్రజలు ఈ టోల్ ఫ్రీ నెంబర్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు పాల్గొన్నారు.

# నిభంధనలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణం పై చర్యలు తీసుకోవాలి

**చర్యలు తీసుకోవడంలో అలసత్వం పదర్శిస్తున్న మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి**
**నిభంధనలకు విరుద్ధంగా రెండో అంతస్తు నిర్మాణం బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు: గంధం మల్లికార్జున రావు**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /అక్టోబర్.21/ కలెక్టరేట్ న్యూస్:**
కొత్తగూడెం పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు డిమాండ్ చేశారు. సోమవారం గ్రీవెన్స్ లో జాయింట్ కలెక్టర్ వేణు గోపాల్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు పట్టణ పరిధిలోని బస్టాండ్ ఎదురుగా 30వ వార్డు మథుర బస్తీలో అనుమతులకు విరుద్ధంగా సెట్ బ్యాక్ నిభంధనలను ఉల్లంఘించి నిర్మాణం చేపడుతున్న స్థల యజమానిపై చర్యలు తీసుకోవాలని, అదేవిదంగా అట్టి అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్న విషయంపై బీఎస్పీ ఆధ్వర్యంలో అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా తూతూమంత్రంగా నోటీసులు జారీ చేయడం తప్ప చర్యలు తీసుకోకపోవడంతో ఆ నిర్మాణం రెండో అంతస్తు స్లాబ్ కూడా వేయడం జరిగిందన్నారు. జాతీయ రహదారిపై ఇసుక, కంకర పోసి పాదచారులు, వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి బస్టాండ్ ఎదురుగా జరుగుతున్న నిర్మాణంపై చర్యలు తీసుకోవడంలో అలసత్వం పదర్శిస్తున్న మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి, శంకర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# హైవేల నిర్మాణాలు వేగవంతం చేయండి..

**ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 21 (అక్షరంన్యూస్)
ఖమ్మం: జిల్లా మీదుగా సాగుతున్న జాతీయ రహదారుల నిర్మాణాలు వేగవంత%శీ% చేయాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఎన్ హెచ్ఏఐ అధికారులను ఆదేశించారు. సంబ%శీ%ధిత అధికారులు ఎంపీని ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం రాత్రి కలిసి.. మ్యాప్ ను చూయించగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ ఆ అధికారులతో మాట్లాడుతూ..నాగర్ కర్నూల్ - అమరావతి, సూర్యాపేట - జంగారెడ్డి గూడెం జాతీయ రహదారులు, ఖమ్మం - కొరివి హైవేలను కలుపుతూ.. ఖమ్మంలో నిర్మించే రింగ్ రోడ్డు, డీపీఆర్ వివరాలను ఆరా తీశారు. సూర్యాపేట - జంగారెడ్డి గూడెం మార్గంలో ఎక్కడెక్కడ సర్వీస్ పాయింట్లు ఇస్తున్నారని ఎంపీ ప్రశ్నించారు. ప్రస్తుతం నిర్మాణాల పురోగతి ఎలా ఉందో తెలుసుకుని.. పూర్తి వివరాలు తనకు అందజేయాలని కోరారు. దిశ సమావేశంలో కూడా చర్చించి సకాలంలో పూర్తి అయ్యేలా చూస్తానని ఎంపీ ఈ సందర్భంగా అన్నారు.

# కల్లోజి శ్రీనివాస్ ను పరామర్శించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**భద్రాద్రి జిల్లా/ లక్ష్మీదేవిపల్లి/ అక్టోబర్.21/ అక్షరం న్యూస్ :**
టియుడబ్ల్యూజే టిజెఫ్ జిల్లా అధ్యక్షులు, ఆంధ్ర జ్యోతి సీనియర్ రిపోర్టర్ కల్లోజి శ్రీనివాస్ మాతృ మూర్తి కొద్దిరోజులు క్రితం చనిపోయారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కల్లోజి జయమ్మ కు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. శ్రీనివాస్ స్వగృహంలో కల్లోజి శ్రీనివాస్ ను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆదినారాయణ, ఇస్మాయిల్, కొట్టి వెంకటేశ్వర్లు, చావల పురుషోత్తం, తరాల రామ్మూర్తి, దామోదర్, రోహిత్, పోలిశెట్టి ఉపేందర్, హరికృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి స్కిల్ డెవలప్మెంట్

## పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు



**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 21 అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా మెప్మా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ పెద్దపల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఇందిరా మహిళ శక్తి ద్వార 3,00,000 మూడు లక్షల రూపాయలతో ఫుడ్ ట్రాలీ టిఫిన్ సెంటర్ ను ప్రగతినగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే విజయరమణరావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మహిళను గౌరవిస్తూ వారిలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి స్కిల్ డెవలప్మెంట్ ద్వారా బ్యాంకు రుణాలను అందజేయడం ద్వారా మహిళలు ప్రతి వ్యాపారలల్లో రాణించడం జరుగుతుందని అందులో భాగంగా సోమవారం టిఫిన్ సెంటర్ నిర్వాహకులు కొలిపాక సరితకి అభినందనలు తెలియజేస్తూ ఇంత చక్కటి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కౌన్సిలర్లు కో అప్షన్ సభ్యులు మెప్మా డియంసి సతీష్ ఏడియంసి మౌనిక మెప్మా ఆర్పీలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# నవంబర్ 23,24 న జరిగే సిపిఎం జిల్లా 3వ మహాసభల ఆహ్వాన సంఘం కరపత్రం ఆవిష్కరణ



**జ్యోతి నగర్ అక్టోబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో సోమవారం నవంబర్ 23,24 తేదీలలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)-సిపిఐఎం జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయడానికి ఏర్పాటుచేసిన మహాసభల ఆహ్వాన సంఘం కరపత్రం విడుదల చేశారు.. కరపత్రం ఆవిష్కరణ అనంతరం ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎం రామాచారి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న పార్టీ మూడవ మహాసభలను ఎన్టిపిసి ప్రాంతంలో మొదటిసారిగా నిర్వహించడం జరుగుతుంది. సిపిఎం పార్టీ నిరంతరం ప్రజా సమస్యల పైన పోరాడుతుంది. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఎం పార్టీకి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలపై నికరంగా పోరాడుతున్న సిపిఎం పార్టీని ప్రజలు, శ్రేయోభిలాషులు, కార్మికులు, కర్షకులు, దాతలు అందరూ ఆదరించి తమ వంతు ఆర్థిక హార్దిక సహాయ సహకారాలను అందించి ఈ మహాసభలను జయప్రదం చేయడానికి తోడ్పాటును అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు నాంసాని శంకర్, ప్రధాన కార్యదర్శి ఎం రామాచారి, కోశాధికారి ఎన్ బిక్షపతి, చీఫ్ పాట్రన్ గీట్ల లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు తుంగపిండి మల్లేష్, నాయకులు అక్కపాక శంకర్, తోట రవీందర్, కిషన్ నాయక్, కృష్ణారెడ్డి, బక్కారెడ్డి,గుంటి నాగభూషణం, కాంపె పల్లి మల్లేష్ తదితరులు, పాల్గొన్నారు

# కల్వచర్ల లో నిర్మిస్తున్న రైస్ మిల్లు అనుమతి రద్దు చేయాలనీ వినతి



**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 21 అక్షరం న్యూస్బీ**

రామగిరి మండలం కల్వచర్ల గ్రామ పంచాయతీ పరిధిలో ని కృష్ణ వేణి పాఠశాల ఎదుట గృహాల సమూదాయం లో రైస్ మిల్లు నిర్మిస్తున్నారని వెంటనే అనుమతి రద్దు చేసి పనులు నిలిపి వేయాలని గ్రామస్తులు ప్రజావాణి లో ఫిర్యాదు చేసారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ కొన్నేళ్లుగా నివాసాలు ఉంటున్న ఇళ్ల మధ్యలో రైస్ మిల్ ఏర్పడితే దాని నుండి వచ్చే దుమ్ము ధూళి తో అనారోగ్యాల పాలవుతామని, పాఠశాల లో చదివే విద్యార్థుల ఆరోగ్యాలు దెబ్బ తింటాయాన్నారు. వెంటనే స్పందించి చర్యలు చేపట్టి తమ ప్రాణాలు కాపాడాలని అదనపు కలెక్టర్ కి విన్నవించారు. వినతి పత్రం అందించిన వారిలో ప్రభాకర్, సదా శివ, సత్యనారాయణ, మల్లయ్య తో పాటు పలువురు ఉన్నారు.

# పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలి



**బీజేవైఎం ఆధ్వర్యంలో రాస్తారోకో**

**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 21 అక్షరం న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయాలని బీజేవైఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శివంగారి సతీష్ మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయని కారణంగా దాదాపు 7,500 కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్నాయని నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావొస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ పథకానికి తూట్లు పొడుస్తూ విద్యార్థుల హక్కు అయినటువంటి రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుంది అన్నారు డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ పూర్తిచేసిన వేలమంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ రాని కారణంగా యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తే కానీ సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని అన్నారు ఒకవైపు రియంబర్స్మెంటు బకాయిలు చెల్లిస్తే తప్ప మేము కళాశాలలో నడపలేని స్థితిలో ఉన్నామని ప్రైవేటు యాజమాన్యాలు మొర పెట్టుకుంటున్నారని ఫీజు రియంబర్స్మెంట్ పైన ఆధారపడి నడిపిస్తున్న కళాశాలలు వందల సంఖ్యలో ఉన్నాయని మధ్యలోనే కళాశాల యాజమాన్యాలు చేతులెత్తే పరిస్థితి కనిపిస్తుందని ఇటు యాజమాన్యానికి అటు ప్రభుత్వానికి మధ్యలో బలవుతున్నది విద్యార్థులే అని అన్నారు డిగ్రీ.పీజీ ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత సర్టిఫికెట్స్ రాక ఒకవైపు ఉన్నత విద్యకు మరొకవైపు ఉద్యోగ అవకాశాలు వచ్చినా కూడా సర్టిఫికెట్స్ లేని కారణంగా విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టి వేయబడుతున్నాయని ప్రభుత్వాలు మారుతున్న విద్య వ్యవస్థ తీరు మారడం లేదు విద్యార్థుల జీవితాలు బాగుపడటం లేదని విద్యాలయాలను విద్యావ్యవస్థను పటిష్ట పర్చాల్సిన ప్రభుత్వమే విద్యను అంధకారంలోకి నెట్టి వేస్తూ నూతనంగా ఇంటర్నేషనల్ స్కూల్స్ అంటూ యూనివర్సిటీలు అంటూ కొత్త హామీలతో చేతులు దులుపుకుంటుంది తప్ప ఇచ్చిన హామీలు మాత్రం అమలు చేయడం లేదు. ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏంటో విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ లోనే అవగతం అవుతుంది సంవత్సరాల తరబడి అధికారులకు వినతి పత్రాలు ఇస్తున్న అనేక కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదు ప్రభుత్వం ఇచ్చేటటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విద్యార్థుల యొక్క హక్కు అని తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బెజ్జంకి దిలీప్ పల్లె సదానందం పర్స సమ్మయ్య సందీప్ అక్క పెల్లి క్రాంతికుమార్ సంతోష్ విజయ్ ఫహీమ్ వరప్రసాద్ మరియు యువ మోర్చా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# దేశవ్యాప్త కార్మిక సంఘ నిర్మాణం కోసమే ఐ ఎఫ్ టి యు విలీనం అయింది

## బలమైన విప్లవోద్యమ నిర్మాణము కోసం కార్మిక వర్గం ఐక్యం కావాలి.



**జ్యోతి నగర్ అక్టోబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఈనెల 20న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియాలో ఐఎఫ్టియు విలీనం అయిందని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు తోకల రమేష్ తెలిపారు.ఈ సభకు హాజరైన అన్ని జిల్లాల ప్రజలకు కార్మికులకు విప్లవ అభినందనలు తెలుపుతున్నాము.మోడీ తీసుకువచ్చిన నాలుగు లేబల్ కోడ్లు రద్దుకై సమాన పనికి సమాన వేతనం కనీస వేతనాల జీవో సవరణకై రాబోయే పాసిస్తూ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సిన బాధ్యత అన్ని కార్మిక సంఘాలపై కార్మిక వర్గంపై ఉందని ఆ దిశగా ముందుకు సాగాలని విజ్ఞప్తి చేస్తున్నాం.తమిళనాడు మహారాష్ట్ర కర్ణాటక గుజరాత్ బెంగాల్ బీహార్ ఢిల్లీ పంజాబ్ తదితర 14 రాష్ట్రాలలో సంఘటిత రంగాలలో పనిచేస్తున్న టి యు సి ఐ, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా మన దృష్టికి వచ్చింది. దేశవ్యాప్త నిర్మాణానికి ఐఎఫ్టియును టీయూసీఐలో విలీనం చేయాలని ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు తీర్మానించారు.

# మూడవ డివిజన్ లో రోడ్డు నిర్మాణం ప్రారంభం

**జ్యోతి నగర్ అక్టోబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**



తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వెంటనే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎస్ డి ఎఫ్ నిధులతో ప్రతి డివిజన్ కి అభివృద్ధికై ఐదు లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. దీని లో భాగంగా మూడవ డివిజన్లో లో రోడ్డు నిర్మాణానికి టెండర్ పూర్తి చేసి సోమవారం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు 3వ డివిజన్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్, కిషన్ రెడ్డి అద్యక్షతన జరిగిన శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు లిబొంతల రాజేష్ , ఎన్టిపిసి పట్టణ అధ్యక్షులు ఆసిఫ్ పాషా ,కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ తిప్పారపు శ్రీనివాస్లి పాల్గొన్నారు.బొంతల రాజేష్ మాట్లాడుతూ: రానున్న రోజుల్లో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సహకారం తో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి లో ముందుంటుంది మరియు గోదావరిఖనికి గుండెకాయ అయినా ఎన్ టి పి సి లోని ప్రతి ఒక్క డివిజన్లో రోడ్డు వెడల్పు అండర్ గ్రౌండ్ వైరింగ్ చేయడానికి మన ఎమ్మెల్యే కంకణం కట్టుకున్నారని మరియు గోదావరిఖని ఒక స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.1లి800 మెగావాట్ల పవర్ ప్లాంట్ తెచ్చిన ఘనత కేవలం రాజ్ ఠాకూర్ అన్న దక్కుతుంది.స్థానికులకే ఉద్యోగాలు కేటాయించాలని సింగరేణిలో వేరే రాష్ట్రం నుండి వచ్చి ఇక్కడ విధులు చేస్తున్న వారిని పంపించి స్థానిక యువతకే 80% ప్రాధాన్యత ఇచ్చి ఉద్యోగాలు కల్పించాలని ఎమ్మెల్యే గారు పట్టు పట్టి స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నారు.. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,నాయకులు, బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలి

## ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్లు

**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్-21 అక్షరం న్యూస్!**



ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.సోమవారం అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.పజావాణి కార్యక్రమానికి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి సంబంధిత శాఖలకు అదనపు కలెక్టర్ లు కేటాయించి ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ( 33 ) దరఖాస్తులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ లు తెలిపారు. ఓదెల మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన దోడ్డె ఓదెలు సర్వే నెంబర్ 156 ఖాతా నెంబర్ 1001 లో 33 గుంటల వ్యవసాయ భూమి ప్రభుత్వం ద్వారా పొంది సాగు చేస్తున్నానని, ఇట్టి భూమిని 6 గుంటల మేర ఇతరులు ఆక్రమించారని సర్వేయర్ ద్వారా కొలతలు జరిపి హద్దులు నిర్ణయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఓదెలు మండల తహసిల్దార్ రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.శ్రీరాంపూర్ మండలానికి చెందిన వేనిశెట్టి రమేష్ రెవెన్యూ గ్రామ శివారు సర్వే నెంబర్ 167/ఏం/2 లోని తన పేరు మీద ఉన్న రెండు ఎకరాల 8 గుంటల భూమి ఇతరులకు అమ్మకుండా ఇనుగాల రాములు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కావున తనను వేధింపుల నుంచి రక్షించే ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా తగు ఆదేశాలు ఇప్పించగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా శ్రీరాంపూర్ తాసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతర్గాం మండలం పొట్యాల గ్రామానికి చెందిన మల్లేష్ గత సంవత్సరం తన కూతురి వివాహం చేశానని, కళ్యాణ లక్ష్మి చెక్కు గురించి అంతర్గాం రెవెన్యూ ఇన్స్పెక్టర్ ను అడిగితే నాకు రాదని చెబుతున్నారని, తాను అన్ని విధాల కళ్యాణ లక్ష్మి చెక్కు పొందేందుకు అర్హుడనని, తనకు చెక్కు వచ్చేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారిక రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ గార్డ్ ని అభినందించిన సూపరింటెండెంట్ ఆర్ఎంఓ



పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 21 అక్షరం న్యూస్

పది రోజుల క్రితం కన్సల్టేటి దగ్గర తులంన్నర బంగారు గొలుసు పోగొట్టుకున్న అంతర్గం కి చెందిన మహిళ విషయం తెలుసుకున్న సెక్యూరిటీ కలవేని స్వామి సకాలంలో స్పందించి బంగారు గొలుసు వెతికి తిరిగి అప్పగించారు పేషెంట్ మరియు వాళ్ళ బంధువులు సంతోషం తో కృతజ్ఞతలు తెలిపారు విషయం తెలుసుకున్న సూపరిండెంట్ డా.శ్రీధర్ కలవేనీ స్వామినీ శాలువాతో సత్కరించి చేసిన మంచి పనిని అభినందించారు

# అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ కి ఘన నివాళి



శేరిలింగంపల్లి అక్టోబర్ 21 అక్షరం ప్రతినిధి

మియాపూర్ డివిజన్ నడిగడ్డ తాండ ఎంసీపీ ఐ (యు) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఎంసీపీ ఐ (యు )పార్టీ వ్యవస్థాపక నేత కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 16 వర్ధంతిని కామ్రేడ్ దేవనూర్ నర్సింహా అధ్యక్షుతన జరిగింది అనంతరం ఎంసిపిఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తొలి దశ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలకమైన పాత్ర పోషించిన వ్యక్తి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ చట్టసభలలో వరుసగా ఐదు సార్లు శాసనసభ్యునిగా ఉన్నంతకాలం బడుగు బలహీన ఆదివాసి గిరిజనుల, పీడిత ప్రజల గొంతుక అయినందుకు ప్రజలే కామ్రేడ్ ఓంకార్ ని అసెంబ్లీ టైగర్ ని సంబోధించారు. జనాభాలో 93% ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలైన బహుజనులకి రాజ్యాధికారం దక్కాలని కమ్యూనిస్టు పార్టీలను ఏకతాటిపై తీసుకువచ్చిన వ్యక్తి అన్నారు. ఓంకార్ భవన్ బిఎన్హాల్ లో బహుజనులకు రాజ్యాధికారాన్ని కాంక్షిస్తూ అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 16వ వర్ధంతి సందర్భంగా ప్రస్తుత రాజకీయాలు మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపైపార్టీ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం ఉంటుంది. పార్టీ కార్యకర్తలు బహుజనవాదులు పెద్ద ఎత్తున పాల్గొని వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమం పార్టీ మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు డి లక్ష్మి, నర్సింహా, డివిజన్ కమిటీ సభ్యులు ఎస్.కె గౌసియా బేగం, గ్రామ సభ్యులు,ఖైరు నిషా సాబేగం, చాన్ బి, ముఖేశ్వరి, జేబునిషా బేగం, రాములు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగం అజరామరం

## ఎస్సై రవికుమార్

మహబూబాబాద్ జిల్లా/గంగారం /అక్టోబర్ -21(అక్షరం న్యూస్ )

పోలీసు అమరవీరుల త్యాగం అజరామరం.అని గంగారం ఎస్సై రవికుమార్ అన్నారు.సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గంగారం పోలీస్ స్టేషన్ లో పోలీస్ సిబ్బంది తో కలసి పోలీస్ అమర వీరులకు నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి పోలీసు దేశానికి వెన్నెముకలాంటి వాడన్నారు. అనంతరం గౌరవ వందనం చేశారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులలో అసువులు బాసి న పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కానిస్టేబుల్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన

## ...కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల లక్ష్మణ్



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 21 (అక్షరంన్యూస్)

సోమవారం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ఆదేశానుసారం తల్లాడ మండలం తెలగవరం గ్రామానికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారులకు వారాల లక్ష్మణ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రీనివాసరావు, నరసింహారావు, అజయ్, కాళోజి, బ్రహ్మయ్య, పుల్లయ్య, బాబు, నరసింహారావు, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# శివకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం




పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 21 అక్షరం న్యూస్

పెద్దపల్లి రైల్వే హమాలీస్ కోఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు నాలుగవ వార్డు కౌన్సిలర్ స్వర్గీయ కొంతం శ్రీనివాసరెడ్డి స్మారకార్థం సోమవారం పెద్దపల్లి రైల్వే స్టేషన్ ఆవరణలోని హమాలి గుడ్ షెడ్ కార్యాలయంలో కరీంనగర్ శివ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు ఈ వైద్య శిబిరంలో గుడ్ షెడ్ లోడింగ్ అన్లోడింగ్ హమాలి కార్మికులకు బిపి షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు ఈ సందర్భంగా డాక్టర్ కంది మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని డ్రగ్స్ గుట్కా మద్యపానం తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు బరువులు బస్తాలు మోస్తున్న హమాలీ కార్మికుల కోసం మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల పెద్దపల్లి రైల్వే హమాలి కోఆపరేటివ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జంగా సంపత్ డైరెక్టర్లు పెద్దమనుషులు శివకృష్ణ హాస్పిటల్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో శివకృష్ణ ఆసుపత్రి వైద్యులు సిబ్బంది రైల్వే హమాలీ కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్లు సిహెచ్ మోహన్ సిహెచ్ శ్రీశైలం పాలేటి వెంకటేష్ దాగేటి రవి పెద్దమనుషులు తోకల సతీష్ దాగటి రమేష్ తోకల వెంకటేష్ పోసాని రమేష్ బూరం భాను బత్తుల శ్రీకాంత్ శ్రీరాముల ప్రశాంత్ సలేంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు ఇబ్బందులు కల్గకుండా ధాన్యం కొనుగోలు

## ... అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ లాల్-ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో పాల్గొన్న అదనపు

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ -21 అక్షరం న్యూస్



జిల్లాలోని రైతులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ లాల్ అన్నారు.సోమవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా సహకార అధికారి కార్యాలయంలో పెద్దపల్లి సర్కిల్లోని 4 మండలాల పరిధిలోని దాన్యం కొనుగోలు కేంద్రాల అధికారులతో నిర్వహించిన ఖరీఫ్ 2024-25 ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు.పెద్దపల్లి సర్కిల్ లోని పెద్దపల్లి, ధర్మారం, శ్రీరాంపూర్, ఓదెల మండలాలలో ఏర్పాటు చేస్తున్న 101 కొనుగోలు కేంద్రాలలో చేస్తున్న ఏర్పాటుల గురించి అధికారులు వివరించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ లాల్ మాట్లాడుతూ,లి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన పూర్తి చేయాలని , కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గని బ్యాగులు ,ప్యాడ్ క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల దగ్గర పరిసరాలను శుభ్రం చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద టెంట్, త్రాగు నీరు, కుర్చీలు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వర్షాల దృష్ట్యా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. సన్న రకాల ధాన్యం కొనుగోలు వివరాలను టామ్ టామ్ చేయాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు, మద్దతు ధర , రైతులు తీసుకురావాల్సిన డాక్యుమెంట్లు మొదల వివరాలు తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. సన్న రకం దాన్యం నాణ్యత వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువీకరిస్తారని అన్నారు. ఏ.ఈ.ఓ టోకెన్ నెంబర్, ధాన్యం రకం వివరాలు, ధాన్యం పరిమాణం, నాణ్యత మొదలగు అంశాల సర్టిఫికెట్ పరిశీలించి కాంటా పెట్టాలని అన్నారు. కోనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హామాలీలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వివరాలను ఆన్ లైన్ లో ఎంటర్ చేసి ట్రాక్ షీట్ జనరేట్ చేయాలని, రైతులకు 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల, పి.ఏ.సి.ఎస్. సెక్రటరీలు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు, మానిటరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జోన్ వ్యాప్తంగా చైన్‌మన్‌ల బదిలీలు..!

## ప్రణాళికా విభాగం చైన్‌మన్లకు స్థాన చలనం



శేరిలింగంపల్లి అక్టోబర్ 21 అక్షరం ప్రతినిధి

శేరిలింగంపల్లి జోనల్ పరిధిలో అనాదికాలంగా తిష్టవేసి ఉన్న చైర్మన్లకు ఎట్టకేలకు స్థానచలనం. వివరాల్లోకి వెళితే.. ఏండ్ల తరబడి ఒకే సర్కిల్‌లో పాతుకుపోయిన పట్టణ ప్రణాళికా విభాగం చైన్‌మన్లకు స్థాన చలనం కలిగింది. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలకు ఉపక్రమించిన శేరిలింగంపల్లి జోనల్ అధికారులు ఆ మేరకు క్షేత్రస్థాయిలో దిద్దుబాటు చర్యలను ప్రారంభించారు. ఈ మేరకు శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా సర్కిళ్లలో పట్టణ ప్రణాళికా విభాగంలో పని చేస్తున్న చైన్‌మన్‌లను బదిలీ చేస్తూ జోనల్ అధికారులు సోమవారం ఆదేశాలు చేసారు . ఆయా సర్కిళ్ల డీసీల నుంచి వచ్చిన చైన్‌మన్‌ల పనితీరు నివేదికల ఆధారంగా ఈ బదిలీలను చేసారు. ఇందులో శేరిలింగంపల్లి సర్కిల్‌లో పని చేస్తున్న చైన్‌మన్‌లలో లక్ష్మీనారాయణను యూసుఫ్‌గూడ సర్కిల్‌కు , జావీద్‌ను చందానగర్ సర్కిల్‌కు బదిలీ చేసారు. చందానగర్ సర్కిల్‌లో పని చేస్తున్న ఐలయ్యను శేరిలింగంపల్లి సర్కిల్ కి కుమారస్వామిలను పటాన్ చెరు సర్కిల్‌కు బదిలీ చేసారు. కాగా పటాన్ చెరు సర్కిల్‌లో పని చేస్తున్న మల్లేష్‌ను శేరిలింగంపల్లి సర్కిల్‌కు , రాజేందర్‌ను చందానగర్ సర్కిల్‌కు బదిలీ చేసారు. చందానగర్ సర్కిల్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ ప్రవీణ్‌కుమార్(గడ్డం శ్రీను) ను పటాన్ చెరు సర్కిల్‌కు బదిలీ చేసారు. వీరందరినీ తక్షణమే రిలీవ్ చేయాలని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి తన ఆదేశాలలో పేర్కొన్నారు. జోన్ వ్యాప్తంగా నాక్ ఇంజనీర్లను సైతం బదిలీ చేసినట్లు జోనల్ కమిషనర్ తెలిపారు. కాగా సోమవారం సాయంత్రం కొందరు చైన్‌మన్‌లు తమకే కేటాయించిన కొత్త సర్కిళ్లలో రిపోర్ట్ చేసారు.

# విశ్రాంతి లేని ఉద్యోగి.,.. పోలీస్

## ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష

జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)21



దేశ సమగ్రతలో భాగంగా సమాజ భద్రతతో పాటు ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేస్తున్న క్రమంలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులు త్యాగాలు చిరస్మరణీయం....మర వలేనవని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా జిల్లాలోనే రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న అతి పెద్ద పోలీసు అమరవీరులు శాంతి స్థూపం వద్ద కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాతో పాటు వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, వెస్ట్ జోన్ పరిధిలోని ఏసీపీలు, సిఐలు, ఎస్ఐలు సోమవారం పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని, సమాజ శ్రేయస్సు కోసం పోలీసులు నిస్వార్థంగా పని చేస్తున్నారని అన్నారు. విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీసుల త్యాగాలు మరువలేనివని, వాటి విలువలు వెలకట్టలే నివని అన్నారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండుగ. పబ్బాల్ని కూడా త్యజించి పోలీసులు విశ్రాంతి లేని ఉద్యోగులుగా పని చేస్తుంటారని. ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి విది నిర్వహణలో అనువులుబాసిన పోలీసులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యమన్నారు. శాంతి భద్రతలను అదుపులో పెడు తూ.. నేరగాళ్లను నియంత్రిస్తూ.. ప్రతి రోజు ఒక చాలెంజ్ తో పోలీసు యంత్రాంగం పనిచేస్తుందని, పోలీసు అమరవీరుల త్యాగాలను ఆదర్శంగా తీసుకోని, వారి ఆశయాలను నేరవేర్చడానికి అంకిత భావంతో కృషి చేయాలని, ప్రతి ఒక్కరు శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జనగామ, స్టేషన్ ఘనాపూర్, వర్ధన్నపేట ఏసీపీలు పార్థసారథి, బీంశర్మ, అంబటి నర్సయ్య, సిఐలు ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అబ్బయ్య, వేణు, దేవేందర్ రెడ్డి, శ్రీనివాస రావు, దామోదర్ రెడ్డి, తాహ సిల్దార్ మోహసిన్,ఎస్ఐలు డి.నరేష్, బండి శ్రావణ్, హమీద్, రాంకిషన్, శ్రవణ్, బొల్లం వినయ్ కుమార్, చెన్నకేశవ్, శ్వేత తదితరులు పాల్గొన్నారు.





## మాదిగ, మాదిగ ఉపకులాల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

### ఐక్య వేదిక కన్వీనర్ కత్తెర దేవదాస్



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -21(అక్షరం న్యూస్ )**
ఈ నెల 23వ తేది బుధవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ చౌక్ వద్ద నిర్వహించే మాదిగ, మాదిగ ఉప కులాల ఆత్మ గౌరవ సభ కు. మండలం లోని అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్య లో హాజరై విజయవంతం చేయాలని మాదిగ, మాదిగ ఉప కులాల ఐక్య వేదిక కన్వీనర్ కత్తెర దేవదాస్ పిలుపునిచ్చారు. సోమవారం ముస్తాబాద్ మండల కేంద్రం లో రైతు వేదిక వద్ద స్థానిక మాదిగ ఉప కుల ల సభ్యులతో కలసి ఆత్మ గౌరవ సభ కర పత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో మందకృష్ణ మాదిగ కు కృతజ్ఞతలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ను వెంటనే అమలు పరచాలని. మునుముందు జరగబోయే ప్రభుత్వ నియామకాలలో ఎస్సి వర్గీకరణ ప్రత్తిపాదికగా జరగాలని, నేరాళ్ల దళితుల పై జరిగిన ఘటన పై సంబదించిన పోలీసులను డిస్మిస్ చేయాలనీ, మాదిగ ల భూములను ప్రభుత్వ అవసరాలకు తీసుకున్న భూములకు నష్ట పరిహారం చెల్లించాలి అని తదితర డిమాండ్ లతో సభ జరుగుతుంది అని తెలిపారు. ఈ సభ కు మంత్రులు, విశిష్ట అతిధులు, ఆత్మీయ అతిధుల తో పాటు అన్ని మండలల మాదిగ ఉప కులాల నాయకులు పాల్గొంటారని తెలిపారు. ప్రతి గ్రామం నుండి పండుగ వాతావరణం తో ప్రతి గ్రామం లోని మాదిగ, మాదిగ ఉప కులాలు తరలి రావాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమం లో దళిత నాయకులు అవునూరి వెంకట్రాములు, గుండెల్లి దేవరాములు, శ్రీనివాస్, స డిమేల ఎల్లయ్య, సుంచు మల్లయ్య, సుంచు బాబు, కొల్లూరి శంకర్, నల్ల నర్సయ్య, సుంచు సుధాకర్ బాల్ నర్స్ (గుండ్రావ్) రాములు తదితరులు పాల్గొన్నారు

## వరకట్న వేధింపు కేసులో వ్యక్తికి జైలు రూ.10.000వేల జరిమానా



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -21(అక్షరం న్యూస్ )**
భార్యను అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేసిన భర్తకు ఏడాదిన్నర జైలు శిక్ష, పదివేల రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ప్రవీణ్ సోమవారం తీర్పు వెల్లడించినట్లు ముస్తాబాద్ ఎస్ ఐ గణేష్ ఒక ప్రకటన లో తెలిపారు ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ...దోమకొండ మండలం తుల్జాపూర్ గ్రామానికి చెందిన సుంకరి రాజు కు ముస్తాబాద్ మండలం గూడెం గ్రామనికి చెందిన మేఘమాల తో 2010 సంవత్సరంలో వివాహం జరిగిందిఅని,. వీరికి ఒక అబ్బాయి సంతానం కలుగగా,కొన్నేళ్ల తర్వాత అదనపు కట్నం తీసుకురావాలని భార్యను వేదింపులకు గురిచేసేవాడు.వేధింపులు భరించలేక 2015 సంవత్సరంలో ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ సుంకరి రాజు పై ఫిర్యాదు చేసిందిఅని,. పోలీసులు సుంకరి రాజు పై కేసు నమోదు చేసి కోర్టులో అప్పటి ఎస్ ఐ మారుతి చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ సందీప్ వాదించగా ముస్తాబాద్ ఎస్.ఐ. గణేశ్, సీఎంస్ ఎస్.ఐ.రవీందర్ నాయుడు, కోర్టు కానిస్టేబుల్ దేవేందర్ ఏడుగురు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. నిందుతుడు సుంకరి రాజు పై నేరం రుజువు చేయడంతో న్యాయమూర్తి ప్రవీణ్ ఏడాదిన్నర జైలు శిక్షతో పాటు రూ. 10000/- రూల జరిమానా విధించినట్లు ఎస్.ఐ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ లో పాల్గొన్న విద్యార్థిని సన్మానించిన ముస్తాబాద్ ఎస్ ఐ గణేష్




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -21(అక్షరం న్యూస్ )**
ముస్తాబాద్ మండలం నామపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సిలివేరి వికాస్ వర్ధన్ (9వ తరగతి) ఈనెల 13 వ తేదీన నుండి 17 వరకు గద్వాల జిల్లా కేంద్రంలో జరిగిన ఎస్ జి ఎఫ్ రా ష్ట్ర స్థాయి అండర్ 14 క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుడిని ఎస్ ఐ గణేష్ సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ వినియోగించవద్దని చదువు, ఆటలలో ముందంజలో ఉండాలని, ఆటలు మానసికోల్లసంతో పాటు సమాజంలో మంచి గుర్తింపును తీసుకొస్తాయాని అన్నారు. అనంతరం విద్యార్థుడిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు.సుధాకర్ ఉపాధ్యాయ బృందం అభినందించారు

## పోలీసు అమరవీరుల త్యాగం అజరామరం.ఎస్ ఐ గణేష్



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -21(అక్షరం న్యూస్ )**
పోలీసు అమరవీరుల త్యాగం అజరామరం.అని ముస్తాబాద్ ఎస్ ఐ గణేష్ అన్నారు.సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ లో పోలీస్ సిబ్బంది తో కలసి పోలీస్ అమర వీరులకు నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి పోలీసు దేశానికి వెన్నెముకలాంటి వాడన్నారు. అనంతరం గౌరవ వందనం చేశారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులలో అసువులు బాసి న పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారుఈ కార్యక్రమంలో ఎస్ఐ, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

### కునారం వ్యవసాయ పరిశోధన స్థలం

## దండ రాజిరెడ్డి సహకారంతోనే ఏర్పాటు...

### వైస్ ఛాన్సలర్ ను సన్మానించిన.. మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా,అక్టోబర్ 21 అక్షరం న్యూస్:**
కునారం వ్యవసాయ పరిశోధన స్థలం దండ రాజిరెడ్డి సహకారంతోనే ఏర్పాటని కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ కొనియాడారు. మండలంలోని కునారం గ్రామానికి చెందిన దండ రాజిరెడ్డి కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన వనశాఖ వైస్ ఛాన్స లర్ గా ప్రభుత్వం నియమించింది. మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ ఉద్యానవన శాఖ వైస్ ఛాన్సలర్ రాజిరెడ్డిని హైదరాబాదులోని ఉద్యానవన శాఖ కార్యాలయంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సారయ్య గౌడ్ మాట్లాడుతూ మండలంలోని జాఫరా?న్ పేట శివారులో కూనారం వ్యవసాయ పరిశోధన స్థానం దండ రాజిరెడ్డి సహకారంతోనే ఏర్పాటు అయింది అన్నారు. అప్పటి కాంగ్రెస్ ఎమ్మెల్యే దివంగత గీట్ల ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో 2007లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఈ ప్రాంతంలో వ్యవసాయ పరిశోధన ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి రఘువీరారెడ్డి, గీట్ల ముకుంద రెడ్డిలు 2007 అక్టోబర్ లో కుమార వ్యవసాయ పరిశోధన స్థానంలో ప్రారంభించడం జరిగింది అన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు వరిపై పరిశోధన జరిపిన వ్యవసాయ శాస్త్రవేత్తలు ఎన్నో వరి వంగడాలను తయారు చేసి కునారం పరిశోధన స్థానం నుంచి విడుదల చేసిన వరి విత్తనాలు సన్న వరి విత్తనాలు, దొడ్డు వరి విత్తనాలు తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఆంధ్ర, కర్ణాటక పలు రాష్ట్రాలలో కూనారం వరి వంగడాలు రైతులకు అధిక మొత్తంలో దిగుబడి వస్తుంది అన్నారు. వ్యవసాయ పరిశోధన స్థానం ఏర్పాటుకు గిట్ల ముకుంద రెడ్డి ఎంతో కృషి చేశారు అన్నారు. ఈ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించిన వైస్ ఛాన్సర్ దండ రాజిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మార కిషోర్ వకీల్ , ముత్యం శంకర్ గౌడ్, దండ కొండల్ రెడ్డి, రమణారెడ్డి, ఎడి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్‌ల ఘనంగా అమరవీరుల సంస్కరణ దినోత్సవం

### అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉంటాం : పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., లిపోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు, కుటుంబ సభ్యులకు పరామర్శ







**జ్యోతి నగర్ అక్టోబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం కమిషనరేట్ కమిషనరేట్ కార్యాలయం లో మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు. రామగుండం కమిషనరేట్ ఆవరణలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజీ) మంచిర్యాల కలెక్టర్ దీపక్ , పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్. ముఖ్యఅతిథిగా హాజర య్యారు. పోలిస్ గౌరవందనం తీసుకుని, వివిధ సంఘటనలో ఉగ్రవాదులచే, అసాంఘిక శక్తులచే పోరాడి అసువులు బాసిన అమరవీరుల పేర్లను స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా అమరులైన పోలీస్ అధికారులు 214 మంది పేర్లను అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు గారు నివాళులు అర్పించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛము ఉంచి సీపీ గారు, మంచిర్యాల కలెక్టర్ పెద్దపల్లి డీసీపీ , పోలీస్, ఇతర అధికారులు మరియు సిబ్బంది నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... పోలీసు అమరవీరుల దినోత్సవం నిర్వహించుకోవడం వెనుక సైనికుల వీరోచిత పోరాటం మహోన్నత చరిత్ర దాగుంది. 1959 అక్టోబరు 21న భారత్- చైనా సరిహద్దున సియాచిన్ ప్రాంతంలోని భూ భాగాన్ని ఆక్రమించేందుకు చైనా రక్షణ బలగాలు యత్నించాయి. ఆ సమయంలో డీఎస్పీ కరమ్ సింగ్ ఆధ్వర్యంలో విపరీతమైన చలిలో 10 మంది సీ ఆర్ పి ఎప్ జవాన్లు అక్కడ విధులు నిర్వర్తిస్తున్నారు. అక్సాయ్ చిన్ ప్రాంతం లోని హాట్ స్ప్రింగ్ వద్ద జరిగిన పోరాటంలో పది మంది సీ ఆర్ పి ఎప్ జవాన్లు అమరులయ్యారు. భారత దేశ రక్షణ కోసం చివరి రక్తపు బొట్టు వరకు పోరాడి, దేశం కోసం ప్రాణాలు వదిలిన తొలి సందర్భమది. ఇందుకు గాను అన్ని రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులు 1960 జనవరి 9న సమావేశ మయ్యారు. అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించాలని తీర్మానించారు. వీరుల రక్తం పారిన ఆ ప్రదేశాన్ని పవిత్ర స్థలంగా భావించి ఏటా అన్ని రాష్ట్రాల పోలీసులు సందర్శించి నివాళులర్పిస్తున్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం అక్టోబరు 21ని పోలీసు అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటు అమర పోలీసుల వీరల త్యాగాన్ని స్మరించుకొని వారి కుటుంబాలకు సానుభూతిని, సహకారాన్ని ప్రకటించి వారికి ఘనమైన నివాళులర్పిస్తున్నారు.పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం అని వ్యవస్థ సాఫీగా నడవడంలో పోలీసులది కీలకపాత్ర. మావోయిస్టులతో, అసాంఘిక శక్తులతో జరిగే పోరులో అమరులైన పోలీసుల త్యాగాలు అజరామరం. శాంతిభద్రతల పరిరక్షణలో సంఘవిద్రోహక శక్తులకు వ్యతిరేకంగా పోరాడి తమ ప్రాణాలను పణంగా పెట్టారు. పోలీస్ అమరవీరుల త్యాగలు మరువలేనివని,ప్రజల, దేశ రక్షణలో ప్రాణం క%శీ%టే విధి నిర్వహణ గొప్పదని చాటిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. వారి త్యాగాలను స్మరించుకునేందుకే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహిస్తున్నాం. శాంతి భద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసుల స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన సేవలందిస్తాం. పది రోజుల పాటు పోలీసుల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపడుతాం అమరుల కుటుంబాలకు అండగా ఉంటాం .త్యాగమూర్తుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైన%శీ%త తొందరగా పరిష్కరిస్తాం అని అమరుల కుటుంబాలకు అండగా ఉంటాం అని ఎప్పుడు ఎలాంటి ఇబ్బంది వచ్చినా మమ్మల్ని సంప్రదించవచ్చు. సంస్మరణ దినోత్సవం రోజున పోలీస్ అమరవీరుల పోలీసు కుటుంబాల సభ్యులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించారు. కార్యక్రమం లో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ మంచిర్యాల ఏ సి పి ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, ఏసీపీ ఏఆర్ ప్రతాప్, సుందర్ రావు, సీఐ లు, ఇన్స్పెక్టర్స్, సబ్ఇన్స్పెక్టర్స్, రిజర్వడ్ ఇన్స్పెక్టర్స్, రామగుండము పోలీస్ కమిషనరేట్ పోలీస్ సంఘం అధ్యక్షులు బొర్లకుంట పోచలింగం , ఎఒ అశోక్ కుమార్, ఏఆర్ , సివిల్, వివిధ వింగ్స్, సీపీఓ సిబ్బంది మరియు అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అయోడిన్ ఉప్పునే వాడండి డాక్టర్ ప్రమోద్ కుమార్

### అయోడిన్ లోప రుగ్మతలను అరికట్టండి




**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 21 అక్షరం న్యూస్**
ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవం ను పురస్కరించుకొని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల పెద్దపల్లి యందు సెమినారు ఏర్పాటు చేసి దీనిపై అవగాహన కల్పించడం జరిగిందని డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అన్నారు మనిషి రోజు తీసుకునే ఆహారంలో సూక్ష్మ మూలకం అయిన అయోడిన్ చాలా ముఖ్యమైనది ఈ అయోడిన్ సూక్ష్మ ఖనిజము జీవక్రియ రేటును సమతుల్యం చేస్తూ థైరాయిడ్ ఉత్పత్తిని నియంత్రిస్తూ ప్రోటీన్ జీవ క్రియలలో సహాయపడుతూ మరియు మెదడు అభివృద్ధికి ఎముకల పెరుగుదలకు సహాయపడుతుంది అని డాక్టర్ ఆర్ రాజమౌళి ఎన్ సిడి ప్రోగ్రాం అధికారి అన్నారు రోజు తీసుకునే ఆహారంలో తగినంత 150 మైక్రో గ్రాములు అయోడిన్ లభ్యం కాదు కావున అయోడిన్ కల్పిన ఉప్పును వంటలలో వాడడం శ్రేయస్కరం అని తెలిపారు ఉప్పులోని అయోడిన్ ఆవిరి కాకుండా ఉప్పు డబ్బా మూతను గట్టిగా పెట్టాలని అయోడిన్ లోపం వలన గాయిటర్ వ్యాధి ఐపో థైరాయిడిజం హైపర్ థైరాయిడిజం మృత శిశు జననాలు బుద్ధి మాన్యముతో పిల్లలు పుట్టడం పిల్లల్లో శారీరక మరియు మానసిక పెరుగుదల లేకపోవడం గర్భస్రావాలు జరగడం లాంటి సమస్యలు ఏర్పడతాయని అన్నారు అందుకే అయోడిన్ ఉప్పును వాడాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజమౌళి ఎన్సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ గణేషన్ స్థానిక కళాశాల ప్రిన్సిపల్ అశోక్ వైస్ ప్రిన్సిపల్ మధుసూదన్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్-2 అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## లారెన్స్ బిష్ణోయ్ నెక్స్ట్ టార్గెట్ రాహుల్ గాంధీ, అసదుద్దీన్ ఒవైసీ..



ఒడియా సినీ నటుడు బుద్ధాదిత్య మొహంతి ఇటీవల కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌లపై సోషల్ మీడియా పోస్ట్‌తో రాజకీయ దుమారం రేపారు.మొహంతి వివాదాస్పద పోస్ట్‌లో బిష్ణోయ్ తదుపరి టార్గెట్స్ రాహుల్ గాంధీ, చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ అని అన్నారు.'జర్మనీలో గెస్టాపో ఉంది.. ఇజ్రాయెల్‌లో మొసాద్ ఉంది.. ఉంది.. ఇప్పుడు భారత్‌లో లారెన్స్ బిష్ణోయ్ ఉన్నారు.. ఆ జాబితాలో నెక్స్ట్ టార్గెట్ ఒవైసీ, రాహుల్ గాంధీ ఉన్నారు.' అని బుద్ధాదిత్య పోస్ట్ చేశారు.మొహంతి చేసిన ఈ పోస్ట్ రాజకీయంగా దుమారం రేపింది. కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అయిన నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా అతనిపై పోలీసు ఫిర్యాదు చేసింది. ఒడిశా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు ఉదిత్ ప్రధాన్ భువనేశ్వర్ క్యాపిటల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ పోస్ట్‌కు మొహంతిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.'ఎన్‌సీపీ నాయకుడు బాబా సిద్ధిఖిని చంపిన తర్వాత, గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ తదుపరి టార్గెట్ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అని మొహంతి సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నాడు. మా నాయకుడిపై అలాంటి వ్యాఖ్యను మేం సహించలేం' అని ఉదిత్ అన్నారు. ఎన్ఎస్‌యూఐ ఫిర్యాదుతో పాటు సోషల్ మీడియా పోస్ట్ స్క్రీన్‌షాట్‌ను కూడా సమర్పించింది. ప్రస్తుతం పోలీసులు దీనిపై దర్యాప్తు చేస్తున్నారు.దీనిపై మొహంతి సోషల్ మీడియాలో బహిరంగ క్షమాపణలు చెప్పారు. రాహుల్ గాంధీని ఏ విధంగానూ కించపరచడం తన ఉద్దేశం కాదని పేర్కొన్నారు. 'రాహుల్ గాంధీకి సంబంధించి నా గత పోస్ట్.. ఎప్పుడూ ఆయనను టార్గెట్ చేయడం..హానీ చేయడం, కించపరచడం..అతనికి వ్యతిరేకంగా ఏమీ రాయలేదు.. అనుకోకుండా నేను ఎవరి మనోభావాలను ప్రభావితం చేసి ఉంటే.. నా ఉద్దేశం ఇది కాదు. హృదయపూర్వకంగా క్షమాపణలు తెలియజేస్తున్నాను.' అని బుద్ధాదిత్య మొహంతి అన్నారు.ఎన్‌సీపీ నాయకుడు బాబా సిద్ధిఖిను బాంద్రాలో కాల్చి చంపిన కొద్ది రోజుల తర్వాత ఈ పోస్ట్ చేశాడు నటుడు బుద్ధాదిత్య మ్నోహంతి. సిద్ధిఖికి మూడు బుల్లెట్లు తగిలాయి. ముంబైలోని లీలావతి ఆసుపత్రికి తరలించారు. అక్టోబర్ 12న మరణించారు.సోషల్ మీడియా పోస్ట్‌లో లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సిద్ధిఖి హత్యకు బాధ్యత వహించింది. దావూద్ ఇబ్రహీంతో, బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌తో సన్నిహిత సంబంధాల కారణంగా సిద్ధిఖిని లక్ష్యంగా చేసుకున్నట్టుగా పోలీసులు అరెస్టు చేసిన

# విమానాలకు బెదిరింపులు పంపితే జీవిత ఖైదే..

### : కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు హెచ్చరిక



విమానయాన భద్రతే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. బెదిరింపులకు పాల్పడేవారిని నోఫ్లై జాబితాలో చేర్చేలా చట్టాలను సవరిస్తున్నామని పేర్కొన్నారు.ఆయన నేడు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటి వరకు వచ్చిన బెదిరింపులు మొత్తం బూటకమని తేలిందన్నారు. పౌర విమానయాన శాఖకు కఠినమైన ప్రొటోకాల్ ఉందని.. దానినే తమ శాఖ, విమానయాన సంస్థలు అనుసరిస్తోందని వివరించారు. ఇలాంటి బెదిరింపులు వచ్చిన సమయంలో పరిస్థితి చాలా సున్నితంగా ఉంటుందన్నారు. అంతర్జాతీయ విధివిధానాలను మనం అనుసరించాలని ఆయన వ్యాఖ్యానించారు. బెదిరింపు కాల్స్, సోషల్ మీడియా పోస్టులకు పాల్పడేవారికి జీవిత ఖైదు విధించేలా చట్టపరమైన మార్పులు తెచ్చేందుకు యత్నిస్తున్నామన్నారు. విమానంలో బోర్డింగ్ అయ్యాక బెదిరింపులకు పాల్పడేవారికి ఇటువంటి శిక్ష విధించేలా ఇప్పటికే చట్టంలో సెక్షన్లు ఉన్నాయి. కానీ, ఇతర ప్రాంతాల్లో ఉంటూ బెదిరింపులకు పాల్పడేవారికి కూడా వీటిని వర్తింపజేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనిలో ఉగ్రకోణంపై స్పందించేందుకు కేంద్ర మంత్రి నిరాకరించారు.అక్టోబర్ 14 నుంచి పలు విమానాలకు దాదాపు 100 బెదిరింపులు వచ్చాయి. ఈ అంశంపై పలు వర్గాలతో సమావేశాలు నిర్వహించినట్లు రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానయాన భద్రతా నిబంధనల సవరణ అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామని చెప్పారు. 1982 సేఫ్టీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ చట్టాన్ని సవరించే అంశంపై వివిధ శాఖలతో కూడా చర్చిస్తున్నట్లు వివరించారు. "గత వారం పలు విమానాలకు బెదిరింపులు రావడంతో వేరే మార్గాలకు మళ్లించాము. ప్రతి దానిని ప్రత్యేకంగా విశ్లేషించి వేగంగా, సమర్థవంతంగా చర్యలు తీసుకొన్నాం. అవి తప్పుడు బెదిరింపులైనా.. భద్రత, సురక్షిత విషయంలో రాజీ పడటంలేదు. ప్రయాణికుల ప్రాణాలే మాకు ముఖ్యం. అదే సమయంలో ఒక్క విమానాన్నైనా దారి మళ్లించాలనో, జాప్యం చేయాలనో మేము అనుకోవడం లేదు. హెూంశాఖ, ఇతర ఏజెన్సీలతో కలిసి వీటిపై దర్యాప్తును వేగవంతం చేస్తున్నాం. రానున్న రోజుల్లో మెరుగైన పరిస్థితిని చూస్తాం" అని కేంద్ర మంత్రి చెప్పారు.శనివారం ఒక్కరోజే 30కి పైగా విమానాలకు బాంబు బెదిరింపులు రాగా.. ఆదివారం సైతం 24 విమానాలకు వచ్చాయి. ఇండిగో, విస్తారా, ఎయిరిండియా, ఆకాశ ఎయిర్‌తోపాటు పలు అంతర్జాతీయ సర్వీసు విమానాలు కూడా ఈ జాబితాలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీటిలో ఇండిగో, విస్తారా, ఎయిరిండియాకు చెందిన విమానాలు ఆరు చొప్పున ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ బెదిరింపుల గురించి సంబంధిత అధికారులకు తెలియజేశామని, వారి ఆదేశాల మేరకు భద్రతా విధానాలను పాటిస్తున్నామని విమానయాన సంస్థల ప్రతినిధులు వెల్లడించారు. ఈ వారంలో 90కిపైగా విమానాలకు బాంబు బెదిరింపులు రాగా, అవన్నీ నకిలీవేనని అధికారులు తేల్చారు.

## వచ్చే నెలలో ఆ సిరీస్ అవసరం లేదు: సునీల్ గావస్కర్

రంజీ ట్రోఫీ సమయంలో వేరే సిరీస్‌లు నిర్వహించడంపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ అసహనం వ్యక్తం చేశారు.ఒకేసారి వివిధ పర్యటనలు ఉండటంతో స్టార్ ఆటగాళ్లు అందుబాటులో లేక రంజీ ట్రోఫీ విలువ తగ్గిపోతోందన్నారు. ప్రస్తుతం టీమ్‌ఇండియా సీనియర్ జట్టు న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్‌లో తలపడుతోంది. యువ ఆటగాళ్లతో కూడిన భారత్ ఎ జట్టు ఒమన్ వేదికగా జరుగుతున్న వర్ధమాన ఆసియాకప్ టీ20 క్రికెట్ టోర్నీలో ఆడుతోంది. దీంతో చాలామంది స్టార్ ఆటగాళ్లు ఈ రెండు సిరీస్‌ల్లో ఆడుతున్నారు. కొద్దిమంది మాత్రమే రంజీ ట్రోఫీ లో తమ రాష్ట్ర జట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు."భారత్ ప్రస్తుతం న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌ను ఆడుతోంది. కొంతమంది వర్ధమాన ఆటగాళ్లు ఆసియా కప్‌లో పోటీ పడుతున్నారు. రంజీ ట్రోఫీ సీజన్ ప్రారంభమైంది. ఆటగాళ్లను ఇలాంటి సిరీస్‌ల్లో ఆడటానికి తీసుకెళ్లడం వల్ల రంజీ ట్రోఫీ విలువ తగ్గిపోతోంది. వచ్చే నెలలో ఆస్ట్రేలియా పర్యటనకు ముందు దక్షిణాఫ్రికాలో నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్ అవసరం లేదు. అక్టోబర్‌లో భారత్ ఎ జట్టు కూడా ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. దీంతో దాదాపు 50 నుంచి 60 మంది ఆటగాళ్లు రంజీ ట్రోఫీలో తమ రాష్ట్ర జట్లకు అందుబాటులో ఉండరు. భారత్‌లా మరే దేశం కూడా దేశవాళీ టోర్నమెంట్‌ను ఇలా నిర్లక్ష్యం చేయట్లేదు" అని సునీల్ గవాస్కర్ మండిపడ్డారు.న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్ నవంబర్ 5తో ముగుస్తుంది. అనంతరం భారత జట్టు సౌతాఫ్రికా టూర్‌కు వెళ్లనుంది. నవంబర్ 8 నుంచి సఫారీలతో నాలుగు టీ20ల సిరీస్ ఆడనుంది. తర్వాత టీమ్‌ఇండియా బోర్డర్-గావస్కర్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియాలో పర్యటించనుంది.

## వంద శాతం నొప్పి లేకుండా ఉన్నా.. ఫిట్‌నెస్‌పై అప్‌డేట్ ఇచ్చిన మహ్మద్ షమి



కొంతకాలంగా తన ఫిట్‌నెస్‌పై వస్తున్న వార్తలపై టీమ్‌ఇండియా స్టార్ పేసర్ మహ్మద్ షమి స్పందించాడు. తాను ప్రస్తుతం గాయం నుంచి 100 శాతం కోలుకున్నట్లు తెలిపాడు.ప్రస్తుతం నొప్పి వంద శాతం తగ్గిపోయిందని పేర్కొన్నాడు. 2023 వన్డే ప్రపంచ కప్ తర్వాత చీలమండ గాయానికి శస్త్రచికిత్స చేయించుకున్న షమి.. తర్వాత ఆటకు దూరంగా ఉన్నాడు. వచ్చే నెలలో ప్రారంభంకానున్న బోర్డర్-గావస్కర్ ట్రోఫీతో పునరాగమనం చేయాలని చూస్తున్నాడు. ఈ క్రమంలోనే ఇటీవల భారత కెప్టెన్ రోహిత్ శర్మ షమి ఫిట్‌నెస్ గురించి మాట్లాడాడు. షమి మోకాలిలో వాపు రావడంతో ఆలస్యంగా కోలుకుంటున్నాడని రోహిత్ చెప్పాడు. పూర్తిగా కోలుకుని అతడిని ఆస్ట్రేలియాకు కెళ్లాలనుకోవట్లేదని పేర్కొన్నాడు. ఈ నేపథ్యంలోనే షమి తన ఫిట్‌నెస్‌పై అప్‌డేట్ ఇచ్చాడు. ప్రస్తుతం ఎన్‌సీఏలో ఉన్న షమి.. న్యూజిలాండ్‌తో తొలి టెస్టు ముగిసిన అనంతరం ఆదివారం నెట్స్‌లో పూర్తిస్థాయిలో బౌలింగ్ చేశాడు."నేను నిన్న బౌలింగ్ చేసిన విధానం చాలా సంతోషాన్నిచ్చింది. అంతకు ముందు తక్కువ దూరం నుంచి పరుగెత్తుకుంటూ వచ్చి బౌలింగ్ చేశా. ఎందుకంటే ఎక్కువ లోడ్ తీసుకోకూడదనుకున్నాను. కానీ, ఆదివారం నేను పూర్తిస్థాయిలో బౌలింగ్ చేయాలని డిసైడ్ అయ్యా. 100 శాతం బౌలింగ్ చేశాను. మంచి రిజల్ట్ వచ్చింది. 100 శాతం నొప్పి లేకుండా ఉన్నాను. నేను ఆస్ట్రేలియా సిరీస్‌లో ఆడతానా లేదా అని చాలా కాలంగా అందరూ ఆలోచిస్తున్నారు. కానీ, దానికి ఇంకా సమయం ఉంది. ప్రస్తుతం నా దృష్టంతా ఫిట్‌నెస్‌పై, ఆస్ట్రేలియా సిరీస్‌కు ఎంత బలంగా ఉండాలనే దానిపైపే ఉంది. ఆస్ట్రేలియాలో మనకు ఎలాంటి బౌలింగ్ ఎటాక్ అవసరమో నాకు తెలుసు. నేను మైదానంలో ఎక్కువ సమయం గడపాలి. అందుకే ముందుగా రంజీ ట్రోఫీలో కొన్ని మ్యాచ్‌లు ఆడాలనుకుంటున్నాను" అని షమి వివరించాడు.

## ముగిసిన తొలి రోజు గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష



హైదరాబాద్: తెలంగాణలో తొలి రోజు నిర్వహించిన గ్రూప్- 1 మెయిన్స్ పరీక్ష ముగిసింది. 31,383 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. ఈ నెల 27 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి.పరీక్షలను వాయిదా వేయాలంటూ ఆందోళనలు జరుగుతున్న నేపథ్యంలో కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ఠ భద్రత ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అన్ని కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ విధించారు. పరీక్ష గది, చీఫ్ సూపరింటెండెంట్, పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని పరిశీలించారు. హైదరాబాద్ జిల్లాలో 5,613 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 4,896 మంది హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 87.23% హాజరైనట్టు ఆర్డీఓ జైపాల్ రెడ్డి తెలిపారు.

## భారత్ లౌకిక దేశంగా ఉండాలనుకోవడంలేదా?: పిటిషనర్‌కు సుప్రీం ప్రశ్న



సోషలిస్ట్ (సామ్యవాద), సెక్యులర్ (లౌకిక) పదాలు రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణంలోనే కీలకమైనవని ఇప్పటికే ఎన్నో తీర్పులు నొక్కిచెప్పాయని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది.రాజ్యాంగ పీఠిక నుంచి ఈ పదాలను తొలగించాలని కోరుతూ భాజపా నేత సుబ్రహ్మణ్య స్వామి తదితరులు దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాలపై నేడు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ పీవీ సంజయ్ కుమార్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది.పిటిషనర్, న్యాయవాది విష్ణు శంకర్ జైన్ తన వాదనలు వినిపిస్తూ.. రాజ్యాంగానికి 1976లో చేపట్టిన 42వ సవరణపై పార్లమెంట్‌లో చర్చే జరగలేదన్నారు. దీనిపై జస్టిస్ ఖన్నా స్పందిస్తూ.. ఈ పదాలకు వివిధ వివరణలున్నాయని.. వేర్వేరుగా అన్వయించుకుంటున్నారని పేర్కొన్నారు. అదే సమయంలో కోర్టులు పలుమార్లు ఇవి రాజ్యాంగంలోని ప్రాథమిక భాగాలుగా అభివర్ణించినట్లు వెల్లడించారు."సోషలిజం అంటే.. అందరికీ సమాన అవకాశాలు ఉండాలని. సమానత్వం అనే అంశాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. మీరు దీనిని మరో రకంగా చూడకూడదు. అప్పుడు వేరే అర్థం కూడా వస్తుంది. ఇక సెక్యులర్ అనే పదం కూడా అంతే" అని ఖన్నా వ్యాఖ్యానించారు. మరో న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ తన వాదనలు వినిపిస్తూ.. ఈ సవరణ అమల్లోకి వచ్చేనాటికి అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించిన విషయాన్ని గుర్తుచేశారు. దీనిపై న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా స్పందిస్తూ "మీరు భారత్ లౌకిక దేశంగా ఉండాలనుకోవడంలేదా..?" అని సూటిగా ప్రశ్నించారు. దీనిపై అడ్వకేట్ జైన్ బదులిస్తూ "భారత్ లౌకిక దేశంగా ఉండకూడదని మేము అనడంలేదు. ఆ సవరణను మాత్రమే సవాలు చేశాం" అని పేర్కొన్నారు. పీఠికలో ఈ రెండు పదాలు చేర్చడం వల్ల పాండోరా బాక్స్‌ను తెరిచినట్లైందని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ప్రజాస్వామ్యం అనే పదాన్ని కూడా తొలగించవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఇక భాజపా నేత సుబ్రహ్మణ్య స్వామి తన వాదనలు వినిపిస్తూ.. పీఠికలో 26 నవంబర్ 1949 తేదీ ఉండటం తప్పని నిరూపిస్తానని పేర్కొన్నారు. " మనకు రాజ్యాంగ పీఠిక రెండు భాగాలుగా ఉండొచ్చు. కానీ, సెక్యులరిజం, సోషలిజం పదాలు చేర్చడానికి భారత ప్రజలు అంగీకరించారని చెప్పడం సరికాదు. పీఠిక రెండు భాగాల్లో ఒక దానిని తేదీతో, మరో దానికి డేట్ లేకుండా ఉంచవచ్చు" అని పేర్కొన్నారు. దీనిపై జస్టిస్ ఖన్నా స్పందిస్తూ.. పిటిషనర్లు సంబంధిత పత్రాలను సమర్పిస్తే పరిశీలిస్తామని చెప్పారు. నోటీసులు జారీ చేయడానికి మాత్రం బెంచ్ అంగీకరించలేదు.

## ఇంటి యజమానులు ఇప్పుడు అద్దెకు ఇళ్లు ఇవ్వలేరు.. కొత్త రూల్ ఏంటంటే..!



ఈ రోజు పల్లెలు, పట్టణాలకి చెందిన చాలా మంది మెట్రో నగరాలకి పరుగులు పెడుతున్నారు. బాగా అక్కడ చదువుకోవచ్చని, లక్షలు డబ్బు సంపాదించే అవకాశం అక్కడ ఉంటుందని నగరాల బాట పడుతున్నారు.యితే గ్రామాల నుండి నగరాలకి ప్రతి రోజు వెళ్లడం కష్టం కాబట్టి చాలా మంది అద్దెకు ఇళ్లు తీసుకొని నివసిస్తున్నారు. ఇక అద్దెకు ఇచ్చే యజమానులు కూడా భారీ అద్దెక్కి తమ ఇళ్లు ఇస్తుండడం మనం చూస్తూ ఉన్నాం. అయితే ఇప్పుడు అద్దెకు ఇళ్లను ఇచ్చే వారు దీనిపై దృష్టి పెట్టాల్సిన సమయం ఆసన్నమైంది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది, ఇది భూస్వాములను చాలా ప్రభావితం చేస్తుంది.పన్ను ఎగవేతలను నిరోధించడం మరియు అద్దె ఆదాయాన్ని సక్రమంగా ప్రకటించడం ఈ కొత్త నిబంధనల ఉద్దేశం. భూస్వాములు ఇప్పుడు వారి అద్దె ఆదాయాన్ని "ఇంటి ఆస్తి నుండి ఆదాయం"గా ప్రకటించవలసి ఉంటుంది. పన్ను ఎగవేత కేసులను తగ్గించడమే ఈ మార్పు యొక్క ఉద్దేశ్యం. అందరు భూస్వాములు అద్దె ద్వారా సంపాదించిన ఆదాయంపై పన్ను చెల్లించాలి. పన్నులను నివారించడానికి అద్దె ఒప్పందాలను అధికారికంగా తెలపకపోవడం పోవడం వంటి మునుపు సాధారణ పద్ధతులు ఇకపై అమలు చేయబడవని దీని అర్థం. పూర్తి అద్దె ఆదాయాన్ని ప్రకటించని పక్షంలో భారీ జరిమానాలు విధించనున్నారు.ఇంటి ఆస్తి నుండి వచ్చే ఆదాయం అంటే వారి ఆస్తిని అద్దెకు ఇవ్వడం ద్వారా సంపాదించిన ఆదాయాన్ని సూచిస్తుంది. కొత్త నియమాలు ఇప్పటికే అమలులో ఉన్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి పన్ను రిటర్న్‌లను ఫైల్ చేసేటప్పుడు, ఇంటి యజమానులు ఈ మార్గదర్శకాలను అనుసరించాలి. తప్పు ప్రకటనలు చేస్తే మాత్రం జరిమానాలు విధించడం జరుగుతుంది. గృహయజమానులు తమ ఆస్తి ఆదాయానికి సంబంధించిన పన్నులపై 30% వరకు ఆదా చేయవచ్చు, ఆర్థిక భారాన్ని తగ్గించడంలో ఇది సహాయపడుతుంది.

## సరిహద్దు గస్తీపై భారత్-చైనా ఒప్పందం.. వివాద పరిష్కారంలో కీలక పురోగతి



దిల్లీ: భారత్-చైనా సరిహద్దులో వాస్తవాధీన రేఖ వెంబడి కొన్నేళ్లుగా వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ వివాదం పరిష్కారం కోసం ఇరు దేశాల సైనికాధికారులు అనేక దఫాలుగా జరిపిన చర్చల్లో తాజాగా కీలక పురోగతి చోటుచేసుకుంది.బలగాల ఉపసంహరణకు సంబంధించి ఇరు దేశాలూ ఓ ఒప్పందానికి వచ్చాయని, వాస్తవాధీన రేఖ వెంట పెట్రోలింగ్ పునఃప్రారంభించడానికి అంగీకరించాయని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. అక్టోబర్ 22-23న రష్యాలో జరగనున్న బ్రిక్స్ 16వ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ వెళ్లనున్న తరుణంలో తాజా పరిణామం చోటుచేసుకోవడం విశేషం."భారత్-చైనా సరిహద్దులో వాస్తవాధీన రేఖ వెంబడి పెట్రోలింగ్ పునఃప్రాంభంపై ఇరు దేశాల మధ్య ఓ ఒప్పందం కుదిరింది. అనేక వారాలుగా జరుపుతున్న చర్చల ఫలితంగా ఈ పురోగతి చోటుచేసుకుంది. బలగాల ఉపసంహరణ, 2020లో తలెత్తిన సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేస్తుంది" అని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. అయితే, బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక చర్చలు ఉంటాయా అన్న ప్రశ్నకు బదులిస్తూ.. భారత్-చైనా మధ్య దౌత్య, సైనిక మార్గాల్లో చర్చలు జరుగుతున్నాయని, అయినప్పటికీ దైపాక్షిక చర్చలకు సంబంధించి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామని అన్నారు.భారత్-చైనా సరిహద్దులోని గల్వాన్ (లోయలో 2020లో చోటుచేసుకున్న ఘర్షణ తర్వాత ఇరుదేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు కొనసాగాయి. ఈ క్రమంలో ఇరు దేశాలు అక్కడ భారీ స్థాయిలో బలగాలను మోహరించాయి. భారత్ కూడా దాదాపు 68వేల మంది సైన్యాన్ని సరిహద్దుకు తరలించింది. ఏదైనా ఊహించని పరిణామం ఎదురైతే దీటుగా స్పందించేందుకు వీలుగా భారత సైన్యం అన్నివిధాలా సిద్ధమైంది. అయితే, వాస్తవాధీన రేఖ వెంట నెలకొన్న ఈ ప్రతిష్టంభనపై ఇరుదేశాల సైనిక ఉన్నతాధికారులు అనేక దఫాల్లో చర్చల్లో పురోగతి కనిపించడంతో పరిస్థితులు కొంతమేర కుదుటపడినట్లు కనబడుతోంది.

## మునగ సాగుతో రైతులకు ఎంతో మేలు....

- రైతులతో మునగ సాగు పై అవగాహన సమావేశం..
- ఎంపీడీఓ రామకృష్ణ



భద్రాద్రికొత్తగూడెం, పినపాక, అక్టోబర్ 21(అక్షరంన్యూస్): మండలంలోని ఏడూళ్ళ బయ్యారం గ్రామపంచాయతీలో సోమవారం ఎంపిడిఓ రామకృష్ణ, ఎంపీఓ కే వెంకటేశ్వరరావు మునగ సాగుపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ,రైతులు సంప్రదాయ సాగు విధానం లో వరి, పత్తి మిరప వంటి పంటలనే నమ్ముకుని సాగు చేస్తున్నారని, ప్రత్యమ్నాయ పంటలపై దృష్టి సారించి ఆర్థిక లాభాలను ఆర్జించవచ్చు అని సూచించారు. అందులో ముఖ్యంగా మునగ సాగుకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు ప్రోత్సాహకాలు, కల్పిస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవగాహన సమావేశంలో మునగ సాగు విధానాలు , మార్కెటింగ్ అంశాలను వివరించి, రైతులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. మండలంలో మునగ సాగుకు ఆసక్తి ఉన్న రైతులు ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించాలన్నారు. అనంతరం తోగ్గుడెం, ఏడూళ్ళ బయ్యారం పల్లె ప్రకృతి వనాలను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యదర్శులను, సిబ్బంది పని తీరును అభినందించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలో నర్సరీల నిర్వహణ సక్రమంగా ఉండాలని, ముఖ్యంగా గ్రామాల్లో, పల్లె ప్రకృతి వనాల్లో తొలగించిన కోనో కార్పస్ మొక్కల స్థానంలో, ఆయా గ్రామ పంచాయతీ నర్సరీల్లో ఉన్న ఎత్తైన మొక్కలను వాటి స్థానంలో నాటాలని సూచించారు. అలాగే ప్రతి పంచాయతీలో పారిశుద్ధ్యం, తాగునీరు, వీధిలైట్లు, చెత్త సేకరణ పనుల్లో అలసత్వం, నిర్లక్ష్యం లేకుండా మల్టీపర్పస్ వర్కర్లు విధులు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జైపాల్ రెడ్డి సాంబశివరావు, రైతులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వివాహవేడుకలకుహాజరైనమాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 21/అక్షరం న్యూస్:కర్ణాటక రాష్ట్రంలోని చల్లకెర నియోజకవర్గ ఎమ్మెల్యే సీనియర్ నాయకుడు టి.రఘుమూర్తి కుమార్తె టిఆర్ సుచి త్ర వరుణ్ ల బెంగుళూరులోజరిగినవివా హ వేడుకకు ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జా జాల సురేందర్ హాజరై నూతన వధూవరు లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు

## కబ్జాదారుల నుండి బ్రహ్మణికుంట చెరువు శిఖం భూమిని కాపాడాలి

- కబ్జాదాలకు సహకరించిన అధికారులని సస్పెండ్ చేయాలి
- ఏఐఎఫ్బీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ డిమాండ్



కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి పట్టణ కేంద్రంలో బ్రాహ్మణ కుంట (చెరువు) శిఖం భూమి చెరువు శిఖంలో 6 ఎకరాల భూమిని పట్టా చేసుకోవడానికి, 4 ఎకరాలు రియల్ ఎస్టేట్ చేసుకోవడానికి అన్ని రకాలుగా కబ్జాచేసుకోవడానికి సహకారం చేసిన అధికారులపై సమగ్ర ఎంక్వయిరీ చేసి సస్పెండ్ చేయాలనీ, కబ్జాకు గురైన భూమిని కాపాడాలని, రి సర్వే నిర్వహించి అన్ని రకాల ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ నిర్ణయించి హద్దులు పెట్టాలని అప్పటి వరకు ఎలాంటి%ఱ% అనుమతులు ఇవ్వకూడదని జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేసేయ్ కి ఏఐఎఫ్బీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ వినతి తిపత్రం ఇచ్చినారు.

బ్రాహ్మణ కుంట చెరువు పై రెండు రోజుల్లో సమగ్రంగా ఎంక్వయిరీ చేసి రిపోర్ట్ ఇవ్వాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేసేయ్ జిల్లా ఇరిగేషన్ ఆఫీసర్ కి ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ బ్రహ్మణి కుంట చెరువు శిఖం భూమిని కాపాడాలని అనేకసార్లు అధికార్లకు ఫిర్యాదు చేసిన పెడచెవిన పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పేరుకే ప్రజావాణి తప్ప రెవిన్యూ సమస్యలపై ఇచ్చిన ఏ ఒక్కటి పరిస్కారం కావడం లేదని అన్నారు. బ్రాహ్మణి కుంట చెరువు శిఖం భూమికి ఎఫ్టిఎల్, బఫర్ జోన్ పై తప్పుడు రిపోర్టులు, హద్దులు రిపోర్టులు ఇవ్వడం ద్వారా కబ్జాదారులు రియల్ ఎస్టేట్ చేసుకోవడానికి చెరువు శిఖం భూమిని కబ్జాలు చేసి రియల్ ఎస్టేట్ గా మార్చి ప్లాట్ లు అమ్ముకుంటున్నారని అన్నారు. మరొకరు ఆరు ఎకరాలు పట్టా చేసుకున్నారని అన్నారు.చెరువు శిఖం భూమిని కబ్జాలా నుండి కాపాడాలని పిర్యాదు చేస్తే నీటిపారుదల శాఖ అధికారులు ఎంక్వైరీ కోసం పోయి రియల్ ఎస్టేట్ వారితో, కబ్జాదారులతో కలిసి చెరువు శికం భూమిని పరిశీలన చేయడం అనేది ఎంతవరకు కరెక్టో ప్రజలు, మేధావులు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి. ప్రశాంత్ కుమార్, బద్రి నేత పాల్గొన్నారు.

## సమన్వయంతో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 21/అక్షరం న్యూస్:రాబోయే స్థానిక సంస్థల ఎ న్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని మ రింత బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త సమన్వయంతో పార్టీని పటిష్టపరచాలని ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థా నిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదే శాల మేరకు ఎల్లారెడ్డి మండల కేంద్రానికి చెందిన ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అ ధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సమిష్టి కృషితోనేరాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టుసాధించే వి ధంగా కార్యాచరణ ఉండాలని అన్నారు. ప్రతీ గ్రామంలో గత ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజ లకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని మరింతగా బలపరచాలన్నారు. తమ గ్రామాలలో ప్ర భుత్వం ద్వారా మంజూరైన సీఎంఆర్ ఎఫ్ చెక్కులుకళ్యాణ లక్ష్మి చెక్కులు,గ్రామ కమి టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. అనంతరంఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై కార్యకర్తల ను అడిగి తెలుసుకున్నారుకాంగ్రెస్ పార్టీలో నాయకులు కార్యకర్తలు పార్టీ వ్యతిరేక కా ర్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేద ని హెచ్చరించారు.

## నేడు జిల్లాలో ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన..

ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 21 (అక్షరంన్యూస్)

ఖమ్మం:ఎంపీ రామసహాయ%శీ% రఘురా%శీ% రెడ్డి మంగళవారం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 9:30 గంటల నుంచి నగరంలోని గట్టయ సెంటర్ వద్ద గల క్యాంప్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. అనంతరం ఉదయం 10:30 గంటలకు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని పరిశీలించి.. అందుబాటులో ఉన్న మెరుగైన వైద్యసేవలు, ఇంకా కావాల్సిన సౌకర్యాల కోసం వివరాలు తెలుసుకుంటారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ, ప్రయివేట్ కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్న%శీ% 3గంటలకు కలెక్టరేట్ లో జరిగే దిశా సమావేశానికి ఎంపీ రఘురాం రెడ్డి హాజరవుతారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారిని ఆదుకుంటుంది

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -21(అక్షరం న్యూస్ )

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారిని ఆదుకుంటుంది అని

ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారుబిఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెరాస హయాంలో చెట్లకు పుట్టలకు రోడ్లకు రైతుబంధు ఇచ్చి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిన చరిత్ర బీ ఆర్ ఎస్ ది అని ఏద్దేవా చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కలెక్టర్ల ఆధ్వర్యంలో రైతులతో చర్చించి రైతుబంధు నిజమైన అర్హులకు ఇస్తే బాగుంటుంది అది ఎలా ఎన్ని ఎకరాలకు అంటూ రైతుల యొక్క అభిప్రాయాలు తీసుకొని ప్రజా ప్రభుత్వంలో వారిని భాగస్వామ్యం చేసాము అన్నారు గత పది సంవత్సరాలలో తెరస ఏ ఒక్కనాడు అయినా ఒక్క రైతుతో చర్చించారా? రైతు అని గుర్తించారా అని ప్రశ్నించారు కాంగ్రెస్ ప్రభుత్వంపై అనవసరమైన ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకోవాలని రైతులకు న్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద చల్లడం మానుకోవాలని అని హితవు పలికారుబిరైతులు ప్రజలు బీఆర్ఎస్ పార్టీ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి కోసం తోడ్పాటు అందచేస్తుంది అన్నారు బిఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుముల రాంరెడ్డి డైరెక్టర్ రాగం కుమార్ బిసి సెల్ మండల అధ్యక్షులు శీల ప్రశాంత్ మద్దికుంట చీకోడు గ్రామ శాఖ అధ్యక్షులు దొనుకుల కొండయ్య కొప్పు రమేష్ యూత్ కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు రంజాన్ నరేష్ తాళ్ల విజయ్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి మిడిదొడ్డి భాను తదితరులు పాల్గొన్నారు

## రక్తదానం చేసిన చొప్పదండి పోలీస్ సిబ్బంది



పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా
రక్తదాన శిభిరం ఏర్పాటు

చొప్పదండి/ కరీంనగర్,అక్టోబర్ 21 (అక్షరం న్యూస్ )

పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా చొప్పదండి పోలీస్ స్టేషన్ నందు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా సేవ్ ద లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవ్ ద లైఫ్ ఫౌండేషన్ ఫౌండర్ అయిన ముప్పిడి రాజ్ కుమార్,గవర్నమెంట్ సివిల్ హాస్పిటల్ కరీంనగర్ డాక్టర్ అయిన డాక్టర్ ఉషారాణి, చొప్పదండి ఎస్సై అనూష, పోలీసు సిబ్బంది,చొప్పదండి మండల ప్రజలు పాల్గొన్నారు. ఇందులో భాగంగా 34యూనిట్ల రక్తాన్ని సేకరించి గవర్నమెంట్ సివిల్ హాస్పిటల్, కరీంనగర్ వారికి ఇచ్చినారు.

## దేవాలయాలకి నూతన రహదారి ఏర్పాటు కోరుతూ వినతిపత్రం



చొప్పదండి /కరీంనగర్, అక్టోబర్ 21 (అక్షరం న్యూస్ )

దేవాలయాలకు నూతన రహదారి కొరకు పాతదారి సర్వే జరిపించాలని సమ్మక్క సారలమ్మ ఉత్సవ కమిటీ కార్యనిర్వాహకుడు చీకట్ల లక్ష్మయ్య సోమవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి వినతి పత్రం సమర్పించారు. చొప్పదండిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవానికి హాజరైన కలెక్టర్ కు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. కాగా దీనిపై స్పందించిన కలెక్టర్ చొప్పదండి తహసీల్దార్ నవీన్ కుమార్ కు సర్వే చేసి,వీలయితే రహదారి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

## పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన
కలెక్టర్ పమేలా సత్పతి,ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

ొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 21 (అక్షరం న్యూస్ )

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ లోని వద్ద కొనుగోలు కేంద్రం ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యం పూర్తిగా ఆరబెట్టుకొని మార్కెట్ యార్డు తీసుకొచ్చి ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందాలని సూచించారు. అలాగే సన్న రకాలకు మద్దతు ధర 2320 పై అదనంగా 500 రూపాయలు బోనస్ చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు తాము పండించిన పంటను కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమములో సొసైటీ అధ్యక్షులు వెలమ మల్లారెడ్డి,ఉపాధ్యక్షులు ముద్దం మహేష్ గౌడ్, చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు కొత్తూరి మహేష్, నాయకులు పాల్గొన్నారు.

## చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి




ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్

చొప్పదండి/ కరీంనగర్,అక్టోబర్ 21(అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో నిర్వహించిన డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమంలో కరీంనగర్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్ మాట్లాడుతూ పిల్లల ఉజ్వల భవిష్యత్తులో డ్రగ్స్ ఆటంకంగా మారుతుందని, చాలామంది విద్యార్థి దశలోనే గంజాయి కి బానిసలు అవుతున్నారని, తద్వారా వారి జీవితం నాశనం చేసుకుంటున్నారని వివరించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు అందరిచే డ్రగ్స్ నిర్మూలన ప్రతిజ్ఞని చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అమీరి శెట్టి రత్నాకర్ రెడ్డి , ఐసీపీస్ నుండి కవిత,పరివర్తన నుండి మాలతి, శ్రీచైతన్య అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండ చిలువను కాపాడిన స్నేక్ సొసైటీ సభ్యులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 21/ అక్షరం న్యూస్ : భారీ వర్షాల కారణంగా హిమాయత్ సాగర్ జలాశయానికి కొండ చిలువ కొట్టుకువచ్చి జలాశయం క్రస్ట్ గేట్లో ఇరుక్కుంది. విషయాన్ని గుర్తించిన అధికారులు కష్టం మీద కొండ చిలువను కాపాడారు. వివరాల ప్రకారం.. జలాశయం క్రస్ట్ గేటు వద్ద ఓ కొండ చిలువ ఇరుక్కుంది. దీంతో కొండ చిలువ నరక యాతన అనుభవించడాన్ని గుర్తించిన జలమండలి అధికారులు వెంటనే స్పందించారు. కొండ చిలువను కాపాడేందుకు వెంటనే స్నేక్ సొసైటీ సభ్యులకు సమాచారం అందించారు. క్రస్ట్ గేట్ వద్ద ఇరుక్కున కొండ చిలువను అతి కష్టం మీద కొండ చిలువను కాపాడి వెలికి తీశారు. దైర్యంగా క్రస్ట్ గేటు వద్దకు దిగి పాము నోటిని పట్టుకొని తాడు సహాయంతో స్నేక్ సొసైటీ సభ్యులు కాపాడి పైకి తీసుకువచ్చారు. అనంతరం భారీ కొండ చిలువను జూ అధికారులకు అప్పగించారు. భారీ వర్షాలకు హిమాయత్ సాగర్ జలాశయంకు కొండ చిలువ కొట్టుకువచ్చినట్లుగా అధికారులు భావిస్తున్నారు.

## నూతనంగా నియామకమైన ఉపాధ్యాయు లతో సమావేశం

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 22/అక్షరంన్యూస్:ఇటీవల నూతనంగా నియామకమైనఉపాధ్యాయులతోమండల విద్యా ధికారి ఎమ్ వెంకటేశం సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటుచేసి దిశానిర్దేశం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యా యులుపాఠశాలకు సమయానికి చేరుకొని సమయపాలన పాటించాలని సూచించా రు విద్యార్థులకు సరియైన రీతిలో వారికి అర్థమయ్యే విధంగా విద్యాబుద్ధులు నేర్పిం చాలని సకాలంలో రిపోర్టులు అందించాలని నవంబర్ 8వ తేదీ నిర్వహించే న్యాస్ మూడవ మాదిరి పరీక్షను సమర్థవంతంగా నిర్వహించాలనితెలిపారు ఉపాధ్యాయుల యొక్కబాధ్యత పాఠశాలపట్లనిబద్ధత పాఠశాలకు వచ్చేవిద్యార్థుల పట్ల ప్రేమానురాగా లతో విద్యబోధన కొనసాగించాలని ఉద్బోధించారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధా న ఉపాధ్యాయులు వివెంకటేశ్వరరావు ఎం మాణిక్యం ఎంఆర్ సిసిబ్బంది అశోక్ కాశి రాం సిఆర్ పిలు పాల్గొన్నారు



## యుద్ధ ప్రాతిపదికన ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలి.......



రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి
ప్రణాళికాబద్ధంగా ఓటరు జాబితా సవరణ స్వీప్ కార్యక్రమాల నిర్వహణ..
ఎమ్మెల్సీ స్థానాల ఓటరు నమోదు
దరఖాస్తుల విచారణ, ఓటర్ జాబితా రూపకల్పనపై
జిల్లా కలెక్టర్ లకు విసి ద్వారా సమీక్షించిన సీఈఓ

ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 21 (అక్షరంన్యూస్)

ఎమ్మెల్సీ స్థానాల ఓటరు నమోదు, దరఖాస్తుల విచారణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.

సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పనపై జిల్లాల కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా రెవెన్యూ అధికారి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఎన్నికల విభాగ అధికారులతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో లిరాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,లి ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు వస్తున్న దరఖాస్తుల విచారణ మిషన్ మోడ్ లో పూర్తి చేయాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ -2025 కోసం స్వీప్ కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలని, దీని కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని అన్నారు. ఓటర్ల నమోదు తో పాటు దివ్యాంగులు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్ మొదలగు వర్గాలు, ఆదివాసీ, గిరిజనుల ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, ఎలెక్షన్ డి.టి. అన్సారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి.... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 21 (అక్షరంన్యూస్)

ప్రజావాణి దరఖాస్తులను అధికారులు సకాలంలో పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కల్లూరు మండలం పేరువంచ గ్రామానికి చెందిన కె. దుర్గ తన భర్త మరణించారని, తనకు వితంతువు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మండల ఎంపిడిఓకు ఎండార్స్ చేస్తూ, విచారణ చేసి అర్హత మేరకు పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం నగర పాలక సంస్థ 37వ డివిజన్ కు చెందిన తలారి సుగుణమ్మ, తన భర్త చనిపోయారని తనకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతినెల 35 కిలోల బియ్యం వచ్చే విధంగా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిని, పరిశీలించి తగుచర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయక పంటల పైనే కాకుండా లాభసాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి..

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 21( అక్షరంన్యూస్)

రైతులు సాంప్రదాయక పంటల పైనే కాకుండా లాభసాటి పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడులో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, వాతావరణ సమస్యల కారణంగా పంటలలో తేమ ఉంటుందని, రైతులు ఓపికగా పంట ఆర బెట్టుకొని, తేమ శాతం 8 నుంచి 12 మధ్యలో ఉండేలా చూసుకోవాలని, అప్పుడే మనకు మద్దతు ధర లభిస్తుందని అన్నారు. ప్రైవేటు వ్యాపారుల దగ్గర ఉన్న తూకం నాణ్యతను తూనికలు, కొలతల అధికారులు ఎప్పటి కప్పుడు పరిశీలించాలని అన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రైతుల సౌకర్యార్థం పత్తి కొనుగోలు సంబంధిత సేవలను అందించేందుకు 8897281111 నెంబర్ పై వాట్సాప్ బాట్ ప్రారభించడం జరిగిందని, దీని ద్వారా రైతులు పత్తి అమ్మకం, అర్హత, అమ్మకాల వివరాలు, తరుగు స్లిప్, చెల్లింపు స్థితి, సిసిఐ సెంటర్లలో వేచించే సమయం, కొనుగోలు వంటి అంశాలను తెలుసుకోవచ్చన్నారు. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో పత్తి మద్దతు ధర, రైతులకు సూచనలకు సంబంధించి వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రూపొందించిన కరపత్రాన్ని మంత్రి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పీరంచెరువును అధికారులు అమ్ముకుంటున్నారా..?





- పీరంచెరువు అన్యాక్రాంతం ఆగేనా..?
- ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం
- రోజురోజుకు కుచించుకుపోతున్న పీరంచెరువు
- అంతా తామై నడుపుతున్న ఆయా శాఖల అధికారులు
- విజిట్ చేయకుండా నిర్మాణాలకు అనుమతులు
- చెరువు మనుగడను ప్రశ్నార్ధకం చేయవద్దని కోరుతున్న ప్రజలు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 21/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అధికారుల నిర్లక్ష్యం తారాస్థాయికి చేరింది. చెరువులు, కుంటలు, నాళాలు ప్రభుత్వాలు ఇలా ఏది ఖాళీగా కనిపించిన కబ్జారాయుడు రెచ్చిపోతున్నారు. ఇష్టం వచ్చినట్లుగా కబ్జాలు చేసి అక్రమంగా నిర్మాణాలను ఏర్పాటు చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ కబ్జాలు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయి. ప్రధానంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెరువులు కబ్జాలకు గురైనా పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఎంతో పేరుగాంచిన పీరంచెరువు రోజురోజుకు అన్యాక్రాంతం అవుతుంది. అయినా అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఎన్ని అక్రమ నిర్మాణాలు పుట్టుకువస్తున్నా అధికారులు మాత్రం నోరు మెదపడం లేదు. అధికారులపై ఎవరి ప్రభావం ఉందో తెలియడం లేదు కానీ అక్రమ నిర్మాణాలకు అంతా తామై అధికారులు వ్యవహరిస్తుండడం తీవ్ర విమర్శలకు తావిస్తుంది. ఈ మేరకు స్థానిక ప్రజలు కార్పొరేషన్ అధికారుల పనితీరును శంఖించడం రోజురోజుకు పెరిగిపోయింది. అయినా అధికారులు మాత్రం తీరు మార్చుకోకుండా నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు. చర్యలు తీసుకోవడంలో అధికారుల జాప్యం పట్ల ప్రజలు ఆగ్రహాన్ని వెలిబుచ్చుతున్నారు. ఇక ఇరిగేషన్ సంగతి చెప్పాల్సిన అవసరమే లేదు. బఫర్ జోన్‌లో నిర్మించిన నిర్మాణాలపై కనీసం కన్నెత్తి చూడకుండా వ్యవహరిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు ఎలాంటి స్పందన చూడకపోవడం ఏంటని స్థానికంగా ప్రజలు మండిపడుతున్నారు. అధికారులు అక్రమ నిర్మాణ దారులతో కలిసి ముడుపులు తీసుకుని అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పేక మేడలను తలపించేలా చెరువు బఎఫర్ జోన్ లో నిర్మాణాన్ని నిర్మిస్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. రోజురోజుకు చెరువు దుస్థితి చూస్తే ప్రశ్నార్థకంగా మారుతుందని నిపుణులు అంటున్నారు. చెరువుల అన్యాక్రాంతానికి ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సహకారం అందిస్తున్నట్లు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారుల తీరు మార్చుకొని చెరువును కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

విజిట్ చేయకుండానే అనుమతులు ఎలా...?

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న పీరంచెరువు బఫర్ జోన్ లో నిర్మాణాలు చేపట్టడం విచిత్రంగా ఉందని ప్రజలు మండిపడుతున్నారు. చెరువు బఫర్ జోన్ లో నిర్మించినా నిర్మాణాలకు అనుమతులను అధికారులు ఎలా ఇచ్చారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నిర్మాణం ఇవ్వడం నిబంధనలకు విరుద్ధమని తెలిసి అధికారులు నిర్మాణాలకు సహకరిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారుల తీరుతో చెరువు రోజు రోజుకు అన్యాక్రాంతం అవుతుందని ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కార్పోరేషన్ పరిధిలో ఇరిగేషన్ శాఖ అధికారులు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ఈ నిర్మాణాలను ఎలా ప్రోత్సహిస్తారని స్థానికుల నుంచి పెద్ద ఎత్తున వాదనలు వినిపిస్తున్నాయి. విజిట్ చేయకుండానే అనుమతులు ఇస్తున్నట్లుగా పరిస్థితి గోచరిస్తుందని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ముడుపుల కోసమేనా...

పీరంచెరువు రోజురోజుకు అన్యాక్రాంతం అవుతున్నా క్రమంలో అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేకపోవడం బాధాకరమని స్థానికులు మండిపడుతున్నారు. కేవలం ఒత్తిళ్లకు, లంచాలకు ఆశపడి ఇలాంటి అక్రమార్కులకు అధికారులు సహకరిస్తున్నారు అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల తీరుతో భవిష్యత్తులో చెరువు ఆనవాళ్లే లేకుండా ఉండే పరిస్థితులు దగ్గర్లోనే ఉన్నాయని స్థానికులు వివరిస్తున్నారు. చెరువులో కాపాడాల్సిన ఇరిగేషన్ అధికారులు సైతం లంచాలు తీసుకుంటూ అక్రమాలను ప్రోత్సహిస్తున్నారని తీవ్రంగా ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి మామూళ్ల కోసం చెరువును అన్యాక్రాంతం చేయవద్దని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## శీలం. నాగిరెడ్డి కి నివాళులర్పించిన..మాజీ వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 21 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం రామానుజవరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శీలం.కోటరెడ్డి తండ్రి నాగిరెడ్డి సోమవారం దశ దిన కార్యక్రమం కు హాజరై వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు హోర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, వారితో పాటు పలువురు నాయకులు ఎక్కిరాల సుదర్శన్,తాళ్లూరి. రఘు, ధూపాటి.నరేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గుల కృష్ణారెడ్డి లాలయ్యకు నివాళులర్పించిన తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 21 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి బొగ్గుల కృష్ణారెడ్డి (ఆర్.ఎం.పి డాక్టర్) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం దశదిన కర్మ కార్యక్రమంనందు నారాయణపురం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్ హాజరై, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

షేక్ జమాల్ తదితరులు ఉన్నారు.అదేవిధంగా బాలపేట గ్రామానికి చెందిన తొగరు లాలయ్య ఇటీవల మృతి చెందారు. సోమవారం ఆయన దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు కటిక కిరణ్ కుమార్, సొసైటీ డైరెక్టర్ గోవింద శీను, తాళ్ల వెంకటేశ్వర్లు, రత్తయ్య, గుజ్జర్లపూడి చింటూ, రంగా షేక్ జమాల్ తదితరులుహాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## శీలం నాగిరెడ్డికి నివాళులర్పించిన ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి..

అరగంటకు పైగా శీలం కోటారెడ్డితో ముచ్చటించిన ఎంపీ..

ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 21 (అక్షరంన్యూస్)తల్లాడ మండలంలోని రామానుజవరం మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి తండ్రి నాగిరెడ్డి దశదినకర్మ సోమవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోటారెడ్డితో అరగంటకు పైగా మాట్లాడారు. ఎలా జరిగిందనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, కొమ్మినేని వెంకటేశ్వరరావు కె.వి., దుండేటి కేశవరెడ్డి, తూము వెంకటనారాయణ, పాసంగులపాటి లక్ష్మీనారాయణ, గంగాదేవిపాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్ర రావు, అనుమోలు బుద్ధి సాగర్, షేక్ యాకుబ్ పాషా, స్థానిక నాయకులు ఉన్నారు.

## మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు..

ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 21 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలో మాజీ ఎంపీపీ సోమవారం పలు కుటుంబాలను పరామర్శించారు. రామానుజవరం గ్రామంలో తల్లాడ మండలం రామానుజవరం గ్రామానికి మాజీ సర్పంచ్ శీలం కోటరెడ్డీ తండ్రి శీలం నాగిరెడ్డి దశదిన కార్యక్రమంలో ఆయన పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలు పార్టీలకు చెందిన మండల నాయకులునివాళులు అర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, వైరా జడ్పిటిసి నంబూరి కనకదుర్గ, తల్లాడ మండల బీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి ,దుగ్గిదేవర వెంకటలాల్, జి.వి.ఆర్, కె.వి,కూచిపూడి వెంకటేశ్వర రావు, గోపిశెట్టి వెంకటేశ్వర్లు,పులి కృష్ణారున రావు, నారపోగు వెంకటేశ్వర్లు, ధూపాటి భద్రరాజు, బద్దం కోటిరెడ్డి,శీలం శ్రీనివాస్ రెడ్డి, దిరిశాల నరసింహారావు, పాసంగుల పాటి లక్ష్మీనారాయణ, పగడాల లచ్చిరెడ్డి,పొన్నం కృష్ణయ్య, నల్లమోతు మోహన్ రావు, దగ్గుల రఘుపతి రెడ్డి, ఇంజం కృష్ణార్జున్,దగ్గుల శ్రీనివాస్ రెడ్డి,వజ్రాల రామిరెడ్డి,ధారా విష్ణు మోహన్ రావు.తదితర నాయకులు పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నంద్యాల పుల్లయ్య, నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,చిట్టెం వీరయ్య తదితరులు లాలయ్యకు నివాళు లర్పించిన వారిలో ఉన్నారు...

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం....పి డి ఎస్ యు

పీ డీ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నామాల ఆజాద్

పి.డి. యస్. యూ రాష్ట్ర కమిటీ పిలుపులో ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ...

ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 21 (అక్షరంన్యూస్)

రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు ఇవ్వవలసిన 6,500 కోట్ల రూపాయల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు నేటికీ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెలగాటమాడుతున్నదని పి. డి. యస్. యూ తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి అజాద్,జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

సోమవారం ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనిటీ పి.డి.యస్.యూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వరకు విద్యార్థులు భారీ ర్యాలీగా వెళ్ళగా కలెక్టరేట్ ఎదుట నిరసన తెలియజేస్తున్న విద్యార్థి సంఘ నాయకులను పోలీసులు అడ్డుకోగా, వారితో వాగ్వాదం చేసి, ర్యాలీగా ధర్నా చౌక్ వెళ్లి తమ నిరసన కొనసాగించారు. అనంతరం ట్రైనీ కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందని, అధికారంలోకి వస్తే రాష్ట్ర విద్యారంగాన్ని గాడిలో పెడతానని తెలంగాణ విద్యార్థి లోకానికి హామీ ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత ప్రభుత్వం అనుసరించిన విద్యార్థి వ్యతిరేక విధానాలనే కొనసాగిస్తూ, విద్య వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నదని దుయ్యబట్టారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609